బూర్గంపాడు మండలంలోని సారపాకలోగల బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థులు 2024 పదవ తరగతి ఫలితాల్లో మరోసారి ప్రభంజనం సృష్టించారు. విద్యా సంస్థలు స్థాపించిన నాటి నుండి ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చైర్మెన్ బీఎస్ఆర్ గుర్తు చేశారు. బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ఎస్.వెంకట సాయి గణేశ్ 9.0, కె.సతీష్ కుమార్ గౌడ్ 9.0, జె.సంయుక్త రెడ్డి 8.5, కె.నవనీత్ కుమార్ 8.3 జీపీఏ సాధించారని చైర్మెన్ బీఎస్ఆర్ తెలిపారు. బ్రిలియంట్ విద్యాసంస్థ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి విజయానికి కారుకులైన ఉపాద్యాయులు, తల్లితండ్రుల సహకారం మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

యాజమాన్యానికి, కార్మికుల మధ్య స్వేచ్ఛ కల్పించాం

- మ్యానిఫెస్టోను 100శాతం అమలు చేస్తాము
- సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైంది
- సింగరేణి గుర్తింపు సంఘం ఏరియా సెక్రెటరీ వై.రాంగోపాల్


నవతెలంగాణ-మణుగూరు


కార్మికులకు స్వేచ్ఛను కల్పిస్తూ తమ సమస్యలను అధికారులతో స్వేచ్ఛగా చెప్పుకునేందుకు కార్మికులు, అధికారుల మధ్య స్వేచ్ఛను కల్పించామని సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు (ఏఐటీయూసీ) మణుగూరు ఏరియా సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. మే డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ అనేక విషయాలపై కార్మికులకు సేవలను అందించామన్నారు. పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. లోకల్‌లో డిపార్ట్మెంట్ల వారిగా ఉద్యోగాలను భర్తీ చేయించినట్టు, కార్మికులకు ఎవరి ప్రమేయం లేకుండా క్వార్టర్ కేటాయింపులో ఎలాంటి అవినీతికి చోటూ లేకుండా పారదర్శకంగా కార్మికులందరికీ కౌన్సిలింగ్ ద్వారా క్వార్టర్స్ కేటాయించామన్నారు. కొత్త క్వాటర్స్ నిర్మించేందుకు అధికారులతో చర్చించామన్నారు. వేసవిలో ఎండ తీవ్రతను తగ్గించేందుకు అనేక సౌకర్యాలు యాజమాన్యం చేత ఏర్పాటు చేయించినట్టు తెలిపారు. క్వారీలలో మంచినీటి సౌకర్యాలు, కూలర్లు, షెల్టర్లు ఏర్పాట్లు చేయించినట్టు తెలిపారు. మణుగూరు ఏరియా ఆసుపత్రిలో ఏసీ సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే యాజమాన్యంతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన ఏసీలను ఏర్పాటు చేయించామన్నారు. కౌన్సిలింగ్‌ల ద్వారా బదిలీ నిర్వహించమన్నారు. ఓసీటు కంపెనీలో సర్ఫేస్ మైనరు ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పేందుకు కంపెనీ సిద్ధమైతే యాజమాన్యంతో పోరాడి కంపెనీ చేత యంత్రాలకు భారీ యంత్రాలను కొనిపించి, సర్ఫేస్ మైనర్ పనులను నిర్వహించేందుకు పోరాటం చేసామన్నారు.



కేసీహెచ్‌పీలో తీవ్రమైన డస్ట్, దుమ్ము, విషవాయువులు యంత్రాలతో ఉంటే నీళ్ల చల్లిస్తూ కార్మికుల న్యాయం చేయాలని పోరాటం చేసామన్నారు. కార్మికుల నివాస ప్రాంతాలలో విషపూరితమైన ఏడు ఆకుల చెట్లను తొలగించాలని యాజమాన్యానికి తెలియజేశామన్నారు. వాటిని యాజమాన్యం తొలగించిందన్నారు. వివిధ ప్రాంతాల్లో లైటింగ్, డ్రైనేజీ అంతర్గత రోడ్లపై దృష్టి సారిస్తున్నామన్నారు. డైలీ యువర్ జీఎం పాదయాత్ర నిర్వహిస్తామన్నారు.

ఏఐటీయూసీ పోరాట ఫలితంగా కార్మికుడు పేరుతో గాని, అతని భార్య పేరుతో గాని కారులో సింగరేణిలో పెట్రోల్ కొట్టించేందుకు అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు సంఘంలో గెలిచిన మాకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ జోక్యం ద్వారా ఇంతవరకు గుర్తింపు సంఘం పత్రం ఇవ్వకపోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుస్తుందని అన్నారు.




















కార్మికుల పక్షాన సమస్యలు పరిష్కరిస్తాం

- మణుగూరు ఏరియాలో వైద్య సౌకర్యాలు మెరుగు పరుస్తాం
- కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు
- ప్రాతినిధ్య సంఘం, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు

నవతెలంగాణ-మణుగూరు



10 సంవత్సరాల తర్వాత సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో మణుగూరు ఏరియా ప్రాతినిధ్య సంఘంగా గెలుపొందింది. మే డే సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షులు ఐఎన్‌టీయూసీ నాయకులు కృష్ణంరాజుతో నవతెలంగాణ ముఖాముఖి.

మణుగూరు ఏరియాలో బొగ్గు గనులు ఆవిర్భావం నాటి నుండి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ కార్మికుల పక్షాన అనేక సమస్యలు యూనియన్ పరిష్కరించిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు కార్మికులకు ఏర్పాటు చేయడంలో ఐఎన్‌టీయూసీ ముందున్నదన్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో క్యాడర్ డిస్టర్బ్ అయిందని, తిరిగి ఐఎన్‌టీయూసీని బలోపేతం చేస్తామన్నారు. మణుగూరు సింగరేణి ఏరియా ఆస్పత్రిలో కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు. బీపీ టాబ్లెట్స్ కూడా ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో లేవన్నారు. సింగరేణి యాజమాన్యం నిర్వహించే సంజీవని అంబులెన్స్‌ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రతి చిన్న ఆరోగ్య సమస్యను మణుగూరు వైద్యులు కొత్తగూడెం రిఫరల్ చేస్తున్నారని, మెయిన్ ఆస్పటల్ వారు హైదరాబాద్ రిఫరల్ చేస్తున్నారని, కానీ మళ్ళీ తిరిగి కార్మికుడు మణుగూరు ఏరియా ఆసుపత్రి నుండి రిఫరల్ పంపిస్తేనే కార్పొరేట్ ఆస్పత్రులలో వైద్యం చేస్తున్నారని అన్నారు. దీని కారణంగా కార్మికులు తీవ్ర మానసిక ఒత్తిడికి భయాందోళనకు గురవుతున్నారన్నారు. మణుగూరు ఏరియా ఆసుపత్రి నుండి డైరెక్ట్‌గా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో అధికారికి రూ.25 లక్షలు, కార్మికులకు రూ.8 లక్షలు కేటాయించి యాజమాన్యం కార్మికుల పట్ల వివక్షత చూపుతుందన్నారు. మణుగూరులో సింగరేణి యాజమాన్యం డస్ట్ నివారణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్మికులు, ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. కేసీహెచ్‌పీ వే బ్రిడ్జి, ఓసీ 2 తదితర ప్రాంతాల్లో విపరీతమైన బొగ్గు, దుమ్ము ధూళి పేరుకు పోయిందన్నారు. భారీ వాహనాలు, గాలి దుమారం వచ్చినప్పుడు విపరీతంగా దుమ్ము కార్మికులపై ప్రభావం చూపుతుందన్నారు. వెంటనే రోడ్డుపై ఉన్న దుమ్మును తొలగించి రోజువారీగా నీటిని చెల్లించాలని యాజమాన్యంని డిమాండ్ చేశారు. ప్రకాశం స్టేడియంలో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లైట్లు లేని కారణంగా అసాంఘిక కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం జరుగుతుందన్నారు. యువకులు చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైట్లు ఏర్పాటుచేసి నిత్యం పర్యవేక్షణ చేయాలని యాజమాన్యంని డిమాండ్ చేశారు. స్టేడియంలో వాకింగ్ టాక్ ఏర్పాటు చేయాలని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు నిత్యం వాకింగ్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.

పది ఫలితాలలో శ్రీవిద్య విజయదుందుబి

- విద్యార్థులను అభినందించిన సీఈఓ శ్రీచైతన్య కృష్ణ

నవతెలంగాణ-కొత్తగూడెం



మార్చి 18వ తేదీ నుండి నిర్వహించబడిన పదవ తరగతి పరీక్షలలో శ్రీవిద్య స్కూల్ విద్యార్థులు సత్త చాటారు. 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా అత్యధికంగా 10 జీపీఏ ముగ్గురు విద్యార్థులు సాధించారని విద్యా సంస్థల సీఈఓ శ్రీచైతన్య కృష్ణ తెలిపారు. మంగళవారం శ్రీ విద్యా పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో జీపీఏ 10 సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీవిద్యా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బి.పావని (2409100625) టి.ఉదయ్ ఆదిత్య (2409101157) వి.నైష (2409101025)10/10 సాధించారని చెప్పారు. 9.8 జీపీఏ 13 మంది విద్యార్థులు, 9.0పైగా జీపీఏ 52 మంది విద్యార్థులు సాధించారన్నారు. శ్రీవిద్య పాఠశాలలో మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 53 మంది 9.5 పైగా జీపీఏ సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యా సంస్థల జీఎం నరేష్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు, అందుకు తగిన మౌలిక వసతులు కల్పించుటలో శ్రీవిద్య ఎప్పుడు ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు. శ్రీవిద్య విద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ నిరుపమ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

10 ఫలితాలలో దివ్య హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్




ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన దివ్య హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. దివ్య హైస్కూల్‌కు చెందిన వై. దీక్షిత 9.5, ఎం.లీలా ప్రశాంత్ 9.5, కే.వర్షిత వాణి 9.3, సిహెచ్ వెంకట సాయిరాం 9.3, ఈ శరణ్య 9.3 మార్కులు ఎస్కే రోషిని 9.2 ఎస్.జోష్ణప్రియ 9.2 వి ఆర్య వర్ధన్ 9.2 సాధించడమే కాక 98% ఉత్తీర్ణత సాధించి పట్టణంలోనే దివ్య హైస్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో కరస్పాండెంట్ కిషోర్ రమణారెడ్డిలు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించామని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడుతూ దివ్య హైస్కూల్ విద్యార్థులు జిల్లాలో అగ్రస్థానం నిలిచారని అభినందించారు. విలువలతో కూడిన విద్యను అందించడమే దివ్య హైస్కూల్ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జడ్జి రాజగోపాల్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-ఖమ్మం లీగల్



ఖమ్మం జిల్లా కోర్టు జిల్లా జడ్జిగా శ్రీ. జి. రాజగోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా జడ్జి రాకను పురస్కరించుకొని జడ్జీలు, న్యాయవాదులు, కోర్టు మినిస్టీరియల్ సిబ్బది సాదరంగా స్వాగతం పలికారు. జిల్లా జడ్జి శ్రీ జి. రాజగోపాల్ , ఎన్ సీసీ క్యాడెట్లు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. మిగిలిన జడ్జిలు జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ స్వాగత కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీ కొల్లి సత్యనారాయణ గారు, ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, నేరళ్ల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ చింతనిప్పు వెంకట్, పలువురు సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రుగొండ మండలంలో పదిలో 84శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-చంద్రుగొండ




మండలంలో 233 మంది విద్యార్థులకు గాను 195 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 84శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన్నట్లు మండల విద్యశాఖాధికారి సత్యనారాయణ అన్నారు. సెయింట్ జోషఫ్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత, పోకలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 91శాతం, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82 శాతం, కెజిబివి చంద్రుగొండలో 81 శాతం, మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 శాతం, రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తెలిపారు. ఎ

దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు పట్టణ కాంగ్రెస్ నాయకులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ.. సంఘం జాతీయ అధ్యక్షులు డివి రాజు ఉపాధ్యక్షులు కళ్యాణిల ఆదేశానుసారం భద్రాచలంలో వేసవికాలం నేపథ్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాబ్ తో పాటు దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'పది'లో మైనార్టీ గురుకుల విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ- బూర్గంపాడు



మండల కేంద్రంలో మైనార్టీ బాలికల గురుకులం విద్యార్థినులు మంగళవారం విడుదలైన పదవతరగతి ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. గీతాజ్యోతి తెలిపారు. మైనార్టీ గురుకులంలో 97.30 శాతం ఉత్తీర్ణత సాధిం చడం జరిగిందని ఆమె తెలిపారు. ఎండి. జోహెరా మహీన్, పి.గ్రీష్మలు 9.2 జీపీఏ సాధించి ప్రథ మ స్థానంలో, ఎస్ కె.ఆయేషా, ఎండి.మై మున్నీ సా, ఎ.రష్మిత 9.0 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో, ఎండి.జాస్మిన్, ఎండి.జైనాబ్ 8.5 జీపీఏ సాధించి తతీయ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు. అ త్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ప్రిన్సిపాల్తో పాటు పాఠశాల కోఆర్డినేటర్ వి.మల్లీశ్వరి, ఉపాధ్యాయ బృందం అభినందనలు ఆమె తెలిపారు.

ఓటును అమ్ముకోవద్దు

- ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : డిఎస్పీ చంద్రభాను

నవతెలంగాణ-ఇల్లందు



మే 13న జరగనున్న పార్లమెంట్ ఎలక్షన్‌లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోలని డీఎస్‌పీ చంద్రభాను కోరారు. ఇల్లందు డీఎస్‌పీ చంద్రభాను, గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజశేఖర్ రోళ్లగడ్డ, నర్సాపురం తండాలు సందర్శించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలని భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరుగకుండా కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. డబ్బులు కోసం ఓటు హక్కు అమ్ముకోవద్దని తెలిపారు. వేసవి కాలం కనుక ఉదయం పూట ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎక్కువగా వెళ్ళాలని తెలిపారు. సోషల్ మీడియాలో ఇతర పార్టీల గురించి తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ తర్వాత గుండాల చెకపోస్టని సందర్శించి సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

మైనారిటీ గురుకులం బాలుర పాఠశాల విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

10వ తరగతి ఫలితాల్లో భద్రాచలం మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ప్రకటించారు. మా పాఠశాల ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో ఉన్నప్పటికీ మా విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభను కనుపరిచి 100% ఉత్తీర్ణతను సాధించడంలో సఫలీకృతులయ్యారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. మొత్తం 36 మందికి గాను 36 మంది ఉత్తీర్ణులయ్యారు, కాగా అందులో పూనెం అభిరామ్ 9.2 మరియు హమ్మద్ నౌమాన్ పాషా 9.2 సిజీపీఏ సాధించగా యేసు అభిలాష్, షేక్ తన్వీర్ 9.0 సి జీపీఏ సాధించినల్లు చెప్పారు.

ఈత కొలనును ప్రారంభించిన జీఎం

నవతెలంగాణ-ఇల్లందు

ఏరియాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈత కొలనును జీఎం జాన్ ఆనంద్ మగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అని, చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమలేనందున అనారోగ్యపాలవుతున్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, ఇంజనీరు నరసింహారాజు, డిజియం(పర్సనల్) జి.వి.మోహన్ రావు, వైసిఓఏ క్లబ్ సెక్రటరీ మహేష్, అధికారుల సంఘం తరఫున సందీప్, డీజీఎం సివిల్ రవికుమార్, ఎస్టేట్ అధికారి శివకుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, శిక్షకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొనారు.

పది ఫలితాలపై 90.39 శాతం ఉత్తీర్ణత

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో జిల్లా 90.39% ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. మొత్తం 1294 మంది విద్యార్థుల్లో 5875 మంది బాలురు, 6419 మంది బాలికలు ఉన్నారు. వీరిలో బాలురు 5181 మంది, బాలికలు 5931 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బాలిక ఉత్తీర్ణత శాతం 92.40 ఉండగా బాలుర కంటే బాలికలు 4.21 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచారు. గత సంవత్సరం కంటే 11.86శాతం అధిక ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 87 పాఠశాలు 100% ఉత్తీర్ణత సాధించగా అందులో ప్రయివేట్ పాఠశాలలు 35, ప్రభుత్వ యాజమాన్యాలు పాఠశాల 52 ఉన్నాయి. అదేవిధంగా 10 జిపిఎ 70 మంది విద్యార్థులు సాధించగా 68 మంది ప్రయివేట్ విద్యార్థులు రెండు ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు ఉన్నారు.

రామసహాయానికి ఆయిల్ ఫాం సాగుదారుల వినతి



నవతెలంగాణ-అశ్వారావుపేట

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆయిల్ ఫాం సాగుదారు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఖమ్మం ఎం.పీ అభ్యర్థిగా పోటీ పడుతున్న రామ సహాయం రఘురామిరెడ్డికి ఫామాయిల్ గ్రోయర్స్ సొసైటీ బాధ్యులు పుల్లయ్య వినతి పత్రం అందజేసారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశానికి సీపీఐ(ఎం), సీపీఐలు బలపర్చిన ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘు రామిరెడ్డి హాజరు కాగా రైతుల సమస్యలతో కూడిన వినతి అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ కంపెనీలకు కేటాయించిన ఏరియాలలో సుమారు లక్ష ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగులో వుంది. సుమారు 23 వేల మంది రైతులు ఈ పంట సాగులో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. గత సంవత్సరం నుండి ముడి ఆయిల్‌ఫామ్ ధరలు తగ్గుముఖం పట్టాయి, సాగు ఖర్చులు పెరిగి ధర గిట్టుబాటు కావడం లేదని వివరించారు. కావున ఆయిల్ పామ్ టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ.20 వేలు తగ్గకుండా వుండేలా కృషి చేయాలని కోరుతున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేంసూరు మండలం, కల్లూరు గూడెం వద్ద ఆయిల్ ఫెడ్ అధ్వర్యంలో నూతన పామాయిల్ ఫ్యాక్టర్ నిర్మాణానికి భూసేకరణ చేసినప్పటికీ, ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అశ్వారావుపేట, అప్పారావు పేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలలో వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబులు పాల్గొన్నారు.

అబ్బురపరిచిన నృత్య ప్రదర్శనలు



కళాకారులను ప్రోత్సహించడం హర్షణీయం

స్వేరో జిల్లా అధ్యక్షుడు, ఎరోఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి

నవతెలంగాణ-పాల్వంచ


అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ జనహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.బేర శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పాల్వంచ కేఎస్‌పీ రోడ్ వాసవి బాంకెట్ హాల్ నందు జరిగిన నృత్య ప్రదర్శనలకు సుమారు 100 మంది చిన్నారులు కళా ప్రదర్శనలు ఇచ్చారు. జిల్లా స్థాయిలో ఉన్న శాస్త్రీయ నాట్య గురువులు కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి శాస్త్రీయ నృత్యం కూచిపూడి, జానపద నృత్య గురువులు శాంతి మోహన్, లక్ష్మీ శ్యామ్, పృథ్వీ, వరలక్ష్మి, బాగ్య శ్రీ, ఇందుని ప్రముఖ గురువులని సత్కరించి మేమటోలు అందజేశారు. అనంతరం కళాకారులకు చిన్నారులకు కూడా మేమటోలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాళ్లూరి హరిబాబు, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ డా. కోరాశ్రీ యాదవ్, డీసీఎమ్ఎస్ చైర్మెన్ కొత్వాల శ్రీను, చిరునోముల ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం జనహిత ఫౌండేషన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ సవంత్సరం కళాకారులు ఎక్కువ మంది హాజరవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

కళాకారులను ప్రోత్సహించడం హర్షణీయం....

స్వేరో జిల్లా అధ్యక్షుడు, ఎరో ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి స్వచ్ఛంద సంస్థలు కళాకారులను ప్రత్యేకంగా ప్రోత్సహించడం హర్షణీయమని స్వేరో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ఎరో ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ తాళ్లూరి తిరుణ హరిబాబు పేర్కొన్నారు. పాల్వంచ పట్టణంలో జనహిత ఫౌండేషన్ చైర్మన్ బేర శ్రీలక్ష్మి ఆధ్యర్యంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకల్లో హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భరత నాట్యం, కూచిపూడి, వెస్ట్రన్, ఫోక్ డ్యాన్సుల్లో నిష్ణాతులైన నాట్య గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడారు. భారతీయ సాంప్రదాయ నృత్యాలలో నేటి తరానికి శిక్షణ ఇస్తున్నందుకు నాట్య గురువులను అభినందించారు.













10 పరీక్షలలో ఎక్సలెంట్ విద్యాసంస్థల విజయదుందుబి

ఏజెన్సీలో ఎక్సలెంట్ దే నెంబర్ వన్

నవతెలంగాణ-మణుగూరు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎక్సలెంట్ విద్యాసంస్థల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని ఎక్సలెంట్ విద్యాసంస్థలు మణుగూరు, అశ్వాపురం, ఏడుల్ల బయ్యారం మా విద్యాసంస్థల విద్యార్థులు తమ హవా కొనసాగించారని తెలిపారు. 10/10 పాయింట్లు ఏడుగురు విద్యార్థులు సాధించారని అన్నారు. సాయి, అక్షిత్, పవిత్ర, హన్సిక, సాయిస్థా సుశాంత్, శ్రీలేఖ, స్ఫూర్తి మా విద్యార్థులు పదికి పది పాయింటు సాధించారని తెలుపుటకు గర్వపడుతున్నామన్నారు. 9.8-11, 9.5-16, 9.3-13, 9.2-11, 9.0-14, 9 పైగా గ్రేడులు సాధించిన విద్యార్థులు 86 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంతటి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో నాణ్యమైన విద్య అందించడంలో ఎక్సలెంట్ ది ప్రథమ స్థానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ యూసఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకుబ్, జానీమియా ఖాన్, నరేందర్, సురేష్, లెనిన్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఎక్సలెంట్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పాయం

10/10 జీపీఏ సాధించిన సాయి, అక్షిత్, పవిత్ర, హన్సిక, షాహిస్తా, సుశాంత్, శ్రీలేఖ, స్ఫూర్తిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాక్సిడెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ నరేందర్, సురేష్, లెనిన్, నర్సారెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల్లో 91 శాతం ఉత్తీర్ణత

డీటీడబ్ల్యూవో రూపా దేవి

నవతెలంగాణ-ఇల్లందు

ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో డివిజన్లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల్లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డీటీడబ్ల్యూఓ రూపా దేవి తెలిపారు. మొత్తం గురుకులాల్లో 527 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగా 481 మంది ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. 8 గురుకులాలలో 100% ఫలితాలు సాధించారని తెలిపారు. మామకన్ను, శంబునిగుడెం, ఎస్టిజిహెచ్, ఎస్టిబిహెచ్ గుండాల, గంగారం, ఎస్టిబిహెచ్ ఇల్లందు, అనంతోగు, మర్కోడు ఆశ్రమ పాఠశాలలో అత్యంత ప్రతిష్ట కనబరిచారని చెప్పారు. కృషి చేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాల్లో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విజయ దుందుభి

నవతెలంగాణ-పినపాక



మండలంలోని ఏడూళ్ల బయ్యారంలోని ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు సాధించిన జిపిఏ గ్రేడ్ 10/10 ఏడుగురు సాధించారు. అక్షిత్ ,పవిత్ర, హన్సిక, సాయి, సుశాంత్, శ్రీలేఖ, స్ఫూర్తి సాధించారు. 9 పైగా గ్రేడ్ సాధించిన విద్యార్థులు 31మంది ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంతటి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ యూసఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకుబ్, జానీ మియా ఖాన్, నరేందర్, సురేష్, లెనిన్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

పురేటి వెంకటేశ్వర్లు మృతి పట్ల లేళ్ల సంతాపం

నవతెలంగాణ - జూలూరుపాడు

పాపుకొల్లు గ్రామానికి చెందిన వీఆర్ఏ పురేటి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, మండల సొసైటీ (పిఎసిఎస్) చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నర్వనేని పుల్లారావు, మాజీ ఎంపిపి లాలూ నాయక్ ఉన్నారు.

పది ఫలితాలలో రాధిక స్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-పినపాక



2023-24 విద్యా సంవత్సరం పది ఫలితాలలో రాధిక స్కూల్ విద్యార్థులు 10/10 జీపీఎ మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 10/10 జీపీఎ ముగ్గురు విద్యార్థులు సాధించగా 9.0 జీపీఎ పైబడి 34 మంది విద్యార్థులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక స్కూల్ రాధిక స్కూల్ అని, మారుమూల ప్రాంతంలో ఉంటూ ఇటువంటి ఫలితాలు సాధిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. దీనికి సహకరిస్తూన్న తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 10/10 సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సిహెచ్ జయసింహ రెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా, పాఠశాల ప్రిన్సిపాల్ సజీమన్ వర్మ, ఇంచార్జ్ రామక్రిష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో 86.3 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - అశ్వారావుపేట




పాఠశాల విద్యాశాఖ మంగళవారం వెలువరించిన పదో తరగతి ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు తమ సత్తా చాటారు. నాలుగు పాఠశాలలకు చెందిన నలుగురు బాలికలు 10 జీపీఏ సాధించిన ఘనత పొందారు. ఇందులో భీముని గూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన జ్యోతి చందు 10 జీపీఏ సాధించింది. మండల వ్యాప్తంగా 20 పాఠశాలలోని బాలబాలికలు 77 మంది 9కి పైగా జీపీఏ సాధించారు. మండల ఉత్తీర్ణత శాతం 86.3 గా నమోదు అయిందని ఎం.ఈ.ఓ క్రిష్ణయ్య తెలిపారు. మండలంలో 20 పాఠశాలలకు చెందిన మొత్తం 641 మంది పరీక్షకు హాజరు కాగా 581 ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 86.3 నమోదు అయింది. తెలుగు మీడియం లో 299 పరీక్ష రాయగా 284 ఉత్తీర్ణత పొందారు. తెలుగు మీడియం ఉత్తీర్ణత శాతం 95 నమోదు అయింది. ఆంగ్ల భాషలో 338 మంది పరీక్ష రాయగా 336 మంది పాస్ అయ్యారు. ఇంగ్లీషు మీడియంలో ఉత్తీర్ణత శాతం 99.4 నమోదు అయింది. భీముని గూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల తో సహా గౌతమి, సూర్య, జవహర్ విద్యాలయాలకు చెందిన నలుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు.

పదిలో సత్తా చాటిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

రామచంద్రుని పేట ఏజిహెచ్ఎస్ పాఠశాల 100% ఉత్తీర్ణత

నవతెలంగాణ -దుమ్ముగూడెం



పది పరీక్ష ఫలితాల్లో గిరిజన వసతి గృహాలకు చెందిన పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. రామచంద్రుడి పేట ఏజిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు 100% ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 516 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 458 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియంలో 416 మంది విద్యార్థులకు కాను 377, ఇంగ్లీష్ మీడియంలో 95 మంది విద్యార్థులకు గాను 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కొత్తపల్లి బాలుర వసతి గృహానికి చెందిన తుర్రం వివేక్ 9.3 జిపి మార్కులతో మండల టాపర్ గా నిలవగా , అదే ఆశ్రమ పాఠశాలకు చెందిన మరో విద్యార్థి కుంజా నాగేశ్వరరావు 9.0 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య తో పాటు, కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు మడకం మోతీర్ ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం

నవతెలంగాణ-చంద్రుగొండ

గ్రామపంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శిల పాత్ర ఘనమని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో దామరచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి లావుడియా శంకర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ 30 సంవత్సరాల కాలం పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మంచి పేరు సాధించిన శంకర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి, ఎంపీఓ తులసిరామ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమూహ కవులు, కళాకారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిద్దాం

నవతెలంగాణ-ఖమ్మం

వరంగల్ నగరంలోని కాకతీయ యూనివర్సిటీలో సమావేశం నిర్వహించుకుంటున్న సమూహ సాహితీ సంస్థకు సంబంధించిన కవులు, కళాకారులపై మతోన్మాద ఏబీవీపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వివిధ రాజకీయ, సామాజిక, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం దాడిని నిరసిస్తూ స్థానిక జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రత్యామ్నాయ పౌర సమూహం సీసీఏ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాకి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, ఆవుల అశోక్, మోహన్‌రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్. గోపీనాథ్‌లు మాట్లాడుతూ దేశంలో ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం ఏర్పాటు చేసుకునే హక్కు, వివిధ విషయాలపై స్పందించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, అది రాజ్యాంగం మనందరికీ అందించిన హక్కుని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వరంగల్లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో సమూహ కవులు కళాకారులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఆ సమావేశంపై అకస్మాత్తుగా మతోన్మాద ఏబీవీపీ గుండాలు దారుణంగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను దేశంలోని ప్రతి ప్రజాస్వామిక వాది ఖండించాలని పిలుపునిచ్చారు. మతోన్మాద గుండాల చర్యలను తీవ్రంగా నిరసించాలని కోరారు. పది సంవత్సరాల నుండి దేశంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ రాజ్యాంగ మూల సూత్రాలను తుంగలో తొక్కడం మూలంగానే ఇలాంటి మతోన్మాద శక్తులు చెలరేగిపోతున్నాయని పేర్కొన్నారు. బలహీన పడుతున్న భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని రక్షించుకోవడం, ప్రజాస్వామిక వాతావరణాన్ని కాపాడుకోవడం ద్వారానే మతోన్మాద మూకల చర్యలను వెనక్కి కొట్టగలమని తెలిపారు. భవిష్యత్తులో ఎప్పుడైనా, ఎక్కడైనా మతోన్మాద మూకలు ఇలాంటి దాడులకు తెగబడితే తగిన గుణపాఠం తెలుపుతామని హెచ్చరించారు.

ఈ నిరసన సభలో సీసీఏ ప్రతినిధులు శేషగిరిరావు, చిర్రా రవి, దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్, విద్యార్థి సంఘాల నాయకులు ఆజాద్, రామకృష్ణ, మస్తాన్, రాజకీయ, ప్రజాసంఘాల బాధ్యులు పోటు ప్రసాద్, యర్రా శ్రీకాంత్, ఇబ్రహీం నిర్గున్, అబ్దుల్ రెహమాన్, బాబురావు, మనోహర్ రాజు, వేణు, కిషన్‌నాయక్, డీ.రమేష్, నరేందర్, ఎం.సుబ్బారావు గుమ్మడి కనకరాజు, శ్రీను, వెంకట్, జానీ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో శ్రీ భాస్కర స్కూల్ ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-ఎర్రుపాలెం



పదవ తరగతి ఫలితాలలో మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు 10కి 10 జిపిఏ పాయింట్లు సాధించి ఎర్రుపాలెం మండలంలో ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన యన్నం జస్వంత్ రెడ్డి మీనవోలు గ్రామానికి చెందిన తోట నితిన్ సాత్విక్ లు పదికి పది జీపిఏ సాధించారు.అదే విధంగా 9 జిపిఏ పాయింట్లకు పైగా 12 మంది భాస్కర స్కూల్ విద్యార్థులు సాధించారు. మొత్తం పాఠశాల నుండి 51మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 51 మంది ఉత్తీర్ణులై 100% రిజల్ట్ సాధించారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ భట్లపెనుమర్తి సూర్యనారాయణ, డైరెక్టర్ వెంకటేశ్వరావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం తమ పాఠశాలకు గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

పదిలో సత్తా చాటిన కార్తీక్ విద్యాలయం



నవతెలంగాణ-కొణిజర్ల

పది పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి కార్తీక్ విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్ మాధవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందన్నారు. పరీక్షలు రాసిన విద్యార్థులందరూ పాసైయ్యారన్నారు. కె.యశ్వంత్ 9.7, షేక్ నిఖిల్ పాషా, వై.రమ్య 9.5లు సాధించారు. ఈ సందర్భంగావిద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

మండల స్థాయిలో చైతన్య విద్యాలయం విద్యార్థినికి ద్వితీయ స్థానం

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని చైతన్య విద్యాలయం పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించింది. చైతన్య విద్యాలయం విద్యార్థిని తూటికుంట్ల గ్రామానికి చెందిన ఒదినపల్లి హరిప్రియ 9.7 జిపిఎస్ సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. అదే పాఠశాలకు చెందిన మేరిగ మురళి 9.2 జిపిఎస్ సాధించి ఆ పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. చైతన్య విద్యాలయం నుంచి 25 మంది విద్యార్థులు పరీక్షల రాయగా 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 100 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన హరిప్రియను కరస్పాండెంట్ షేక్ హుస్సేన్ ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

రెయిన్ బో విజయదుందుభి



నవతెలంగాణ-కూసుమంచి

పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్‌బో పాఠశాల అత్యున్నత ఫలితాలను సాధించింది. డివిజన్ పరిధిలో అత్యుత్తమ జీపీఏతో మొదటి స్థానంలో నిలిచింది. వందశాతం ఉత్తీర్ణత సాధించి విజయదుందుభి మోగించింది. ఇద్దరు 9.7 జీపీఏ, ఆరుగురు 9 జీపీఏ, ఇద్దరు 9.5, ఇద్దరు 9.3, ఒకరు 9.2, ఒకరు 9.0 జీపీఏ సాధించారు. వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ప్రణాళికతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు కృషి చేస్తామని కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ తెలిపారు. అత్యున్నత గ్రేడ్లు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన సెంచరీ పాఠశాల



నవతెలంగాణ- కల్లూరు

స్థానిక సెంచరీ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ సత్తా చాటారు. పాఠశాలలో చదివిన కంచ పోగు నవ్యశ్రీ 10/10 జిపిఏ పాయింట్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. కందుల అక్షయ్ 9.8తో ద్వితీయ స్థానంలోనూ, మహమ్మద్ సోనియా రబబ్ 9.7, పైళ్ల పవన్ 9.5 జి పి ఎ పాయింట్లు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఎండి బర్కుల్ల తెలిపారు.

పది ఫలితాలలో సాయి మెరిట్ ప్రభంజనం

నవతెలంగాణ-ముదిగొండ



పదవ తరగతి ఫలితాలలో ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పి.నవీన్‌కుమార్, బి.వంశీ 10/10 జిపిఎ సాధించి ముదిగొండ మండలంలో ప్రథమ స్థానాన్నికైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానంలో పి.లోకేష్ 9.8/10.జిపిఎ, తృతీయ స్థానంలో జి చందు, ఈ మహేష్ 9.7/10 జిపిఎ సాధించి ప్రభంజనం సృష్టించారు. విద్యార్థిని విద్యార్థులు 30 మందికి 30 మంది విద్యార్థులు పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు సాయి మెరిట్ పాఠశాల కరస్పాడెంట్ కందుల శంకరయ్య మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నారాయణరావు, శ్రీనివాసరావు, భూక్య నాగభిక్షం, పంబ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో బాలాజీ హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-కల్లూరు



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కల్లూరు బాలాజీ హైస్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు 10/10 జిపిఏ సాధించి ప్రభంజనం సృష్టించారు. రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమ ర్యాంకులను సాధించారని కరస్పాండెంట్ వలసల బాలాజీ, ప్రధానోపాధ్యాయులు నరేంద్రకుమార్ తెలిపారు. 10/10 జిపిఎ మార్కులు .వలసాల శరణ్య, తుమ్మలపల్లి సాత్విక, అనుమకొండ రవిచంద్ర సాధించారని తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు

రవీంద్రభారతి నూరు శాతం ఫలితాలు

నవతెలంగాణ-ముదిగొండ

మండలంలోని అమ్మపేట రవీంద్రభారతి ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు 10కి పదిమంది పాస్ అయ్యి నూరు శాతం ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎంవి రమణ ప్రిన్సిపాల్ డైరెక్టర్ రాజేశ్వరి,ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, ఇన్చార్జి అజీజ్ పాష అధ్యాపక బందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

'పది'లో పడిన ర్యాంక్

- ఉత్తీర్ణత శాతం పెరిగినా వెనుకబడిన స్థానం
- గతేడాది 18...ఇప్పుడు 21వ స్థానానికి...
- నాడు 88.72%...నేడు 92.24% ఉత్తీర్ణత
- బాలికలదే పైచేయి 94.06%..బాలురు 90.53%

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పాఠశాల విద్యాశాఖ మంగళవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షల్లో ఖమ్మం జిల్లా గతేడాది కన్నా మెరుగైన ఉత్తీర్ణత సాధించినా...జిల్లాల వారీ స్థానం మాత్రం పడిపోయింది. 2022-23 విద్యాసంవత్సరంలో 88.72% ఉత్తీర్ణతతో జిల్లా 18వ స్థానంలో ఉండగా 2023-24లో 92.24% ఫలితాలు సాధించినా జిల్లా స్థానం దిగజారింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా 21వ స్థానంలో నిలిచింది. 99.05% ఫలితాలతో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2021-22తో పోల్చితే జిల్లా స్థానం ఒకింత మెరుగుపడింది. నాడు 22వ స్థానంలో ఉండగా నేడు 21వ స్థానానికి చేరింది. స్టేట్ యావరేజ్ పరంగా చూస్తే 2022లో 90%, 2023లో 86.60%, 2024లో 91.31 శాతంగా జిల్లా స్థానం ఉంది. మూడు సందర్భాల్లోనూ బాలుర కన్నా బాలికలే ఎక్కువశాతం ఉత్తీర్ణులవడం గమనార్హం.



బాలికలదే పైచేయి...

ఈ ఏడాది 16,541 మంది విద్యార్థులు ఖమ్మం జిల్లా నుంచి పదో తరగతి పరీక్షలు రాయగా వీరిలో 15,258 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 90.53 శాతం బాలురు, 94.06% బాలికలు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం బాలురు 8,521 మందికి 7,714 మంది ఉత్తీర్ణులు కాగా బాలికలు 8,020 మందికి 7,544 మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది కూడా 87శాతం బాలురు, 90.5శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ఇలా ప్రతియేటా బాలికలే అత్యధికంగా ఉత్తీర్ణత సాధిస్తుండటం గమనార్హం.

పది ఫలితాల్లో విన్‌ఫీల్డ్ విజయభేరి

నవతెలంగాణ- ఖమ్మం

పది ఫలితాలలో నగరంలోని విన్ ఫీల్డ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిషోర్ కుమార్, పోలవరపు శ్రీకాంత్ తెలిపారు. వీరిలో 8 మందికి -10/10లు, 8మందికి- 9.8లు, 7మందికి-9.7లు మొత్తంగా 9.0 అంతకంటే ఎక్కువ గ్రేడ్లు 58 మందికి వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరాల మాదిరిగానే 100 శాతం ఫలితాలు సాధించామని తెలిపారు .అద్భుత విజయాలు సాధించిన



విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

టైనిటాట్స్ హైస్కూల్ విద్యార్థుల విజయ ఢంకా

నవతెలంగాణ-ఖమ్మం



నగరంలోని టైనిటాట్స్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయఢంకా మోగించారని పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ తెలిపారు. పదో తరగతి పరీక్షలకు 35 మంది విద్యార్థులు హాజరుకాగా 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. టి.యోగిత 10/10 స్కూల్ టాపర్‌గా పి.ఉభయ్ కృష్ణ, టి.రమోల, పి.సాయినాథ్‌లు 9.8 పాయింట్స్ సాధించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లా సత్యనారాయణ, సబితా, పర్వీన్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సెంచరీ పాఠశాల విద్యార్థుల విజయభేరి

నవతెలంగాణ- ఖమ్మం



పదో తరగతి ఫలితాలలో తమ విద్యార్థి డి.జస్వంత్‌కు 10/10 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డి.వి.ఎస్ ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ విద్యార్థి హైదరాబాద్‌లోని రాజేందర్‌నగర్‌లోని తెలంగాణ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ కూడా పొందినట్లు తెలిపారు. తమ పాఠశాలలో 9.0 జీపీఏ, 20 మందికి పైగా సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఎస్ఆర్ ప్రైమ్ విద్యార్థులు

నవతెలంగాణ- ఖమ్మం



పది తరగతి ఫలితాల్లో ఎస్ఆర్ ప్రైమ్ ఖమ్మం విద్యార్థులు అత్యుత్తమ జిపిఏతో ప్రభంజనం సృష్టించారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావం కృషి, పట్టుదలతో, అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని, మట్టిలోని మాణిక్యాలను వెలికితీయుటలో ఎస్ఆర్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.10 జిపిఏ 5 గురు, 9.8 జిపిఏ 12, 9.7 జిపిఏ 12, 9.5 జిపిఏ 7, 9 జిపిఏ పైన 66 మంది సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, సిజిడ్ ఐ మనోజ్ చౌదరి డీజీఎం, జి.లక్ష్మణరావు, జోనల్ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి, డీన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్స్ మూర్తి, కాంతారావు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర బృందం తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

పదోతరగతి ఫలితాలలో న్యూఇరా విజయదుందుభి

నవతెలంగాణ- ఖమ్మం



పదోతరగతి ఫలితాలలో న్యూఇరా పాఠశాల విజయదుందుభి మోగించారని పాఠశాల చైర్మెన్ ఐవి. రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 93 మంది పరీక్ష రాయగా 10/10 పాయింట్స్ సాధించిన వారు 02 కాగా, 9.8 పాయింట్స్ సాదించిన వారు 07 మంది, 9.7 పాయింట్స్ పైగా సాధించిన వారు 03, 9 పాయింట్స్ పైగా సాంధించిన వారు 44 మంది ఉన్నారని, మొత్తం హాజరైన విద్యార్థులలో తెలుగులో 52 మందికి 10 పాయింట్స్ రాగా, హిందీలో 32 మందికి 10 పాయింట్స్, ఇంగ్లీష్‌లో 38 మందికి 10 పాయింట్స్, మ్యాథ్స్ 36 మందికి 10 పాయింట్స్, సైన్స్లో 30 మందికి 10. పాయింట్స్, సోషల్ 44 మంది 10 పాయింట్స్ సాధించారని తెలిపారు. పదోతరగతి పరీక్షలతోపాటు జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్, ఎంసెట్, నీట్ తదితర పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో మాకుమేమే సాటి అని తెలిపారు. న్యూఇరా నుండి ఇంతమందిని మంచి పాయింట్స్తో నిలపటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి.భూమేశ్వరరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పది ఫలితాలలో బేబీమూన్ ప్రభంజనం

నవతెలంగాణ-ఖమ్మం

పది పరీక్షా ఫలితాల్లో బేబీమూన్ విద్యార్థులు తమ సత్తా చాటారని కరస్పాండెంట్ కేసా వీరన్న, కేసా భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సంయుత-9.8, బి. కుషిత-9.8, యం.డి. శాగిల్ 9.8 సాధించారని తెలిపారు. 25 మందికి పైగా 9 జి.పి.ఎ సాధించారని, ఈ విజయానికి కారకులైన అధ్యాపకులను , విద్యార్థులను అభినందించారు.



భరత్ విద్యార్థుల ప్రభంజనం

నవ తెలంగాణ-మధిర

మధిర పట్టణంలోని భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉజ్వల్, అనిల్, అనూష, ఆశ్చర్య లేఖన, బిందు రాష్ట్రస్థాయిలో 5 గురు 10/10 ర్యాంకులు సాధించారు. 9.8 పాయింట్లు ఐదుగురు విద్యార్థులు,24 మంది విద్యార్థులు 9.0 పాయింట్లు పైగా సాధించినట్లు పాఠశాల అధినేత శీలం వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, డీన్ రవీందర్‌రెడ్డి, ఉమా, స్రవంతి, నాగరాజు పాషా, అజీమ్, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ హృదయ్ అద్భుత ఫలితాలు

నవతెలంగాణ- ఖమ్మం

పది ఫలితాలలో నిర్మల్ హృదయ్ పాఠశాల అద్భుత ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ వంగా సాంబశివరెడ్డి తెలిపారు. 57 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించినట్లు ఆయన తెలిపారు. నలుగురు విద్యార్థులు జిపిఏ 10, ఆరుగురు విద్యార్థులు 9.8, 17 మంది విద్యార్థులు 9.7 జీపిఎ సాధించినట్లు తెలిపారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఏ పద్మజ, డైరెక్టర్ వంగా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



శ్రీ వివేకానంద విద్యానికేతన్ విజయభేరి

నవతెలంగాణ -ఖమ్మం

నగరంలోని మామిళ్ళగూడెంలో శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయభేరి మ్రోగించారని పాఠశాల కరస్పాండెంట్ వక్కలంక సత్యానంద్ అన్నారు. వల్లి వాగ్దేవి, కీర్తన జీపీఏ 10 గ్రేడు సాధించగా , హిరణ్మయి, రేణుక, శృతి, శరణ్య 9.8, జీవనసిరి 9.7, సింధు, వాగ్దేవి 9.5 జీపీఏ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



విజయధంకా మోగించిన బాల భారతి విద్యాలయం

నవతెలంగాణ- తల్లాడ

పది ఫలితాలలో తల్లాడ బాల భారతి విద్యాలయం విద్యార్థులు విజయధంకా మోగించారు, 10/10 జిపిఏ సాధించారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. పసుపులేటి అనూష 10/10, గుండా స్నేహిత 10/10, సుధా మోహన్ కుమార్ 9.8, కోసూరి భువన కృతి 9.8, తాళ్లూరి ప్రణవి 9.7, కటికి నికిత 9.7, బొట్టు శాంతన్ కుమార్ 9.7, తోట అజయ్ కుమార్ 9.7, మాదినేని ఉష అశ్విని 9.7, పులిరాంకి మణికంఠ 9.5, గుడిపల్లి శిరీష 9.5, బయ్యారపు స్పందన 9.5, జిపిఏతో 100% ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, ఇన్చార్జి లగడపాటి మాధవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు,




మిలీనియం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఖమ్మం

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఖమ్మం మిలీనియం హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో అత్యధిక ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ జాహెద్ అలీ తెలిపారు. పాఠశాల విద్యార్థులో ఎమ్‌డి ముజైనాబతూల్ 9.8 జిపిఏతో స్కూల్ టాపర్గా, సఫియా అహ్మదీ 9.3, ఎడుపల్లి లాస్యశ్రీ 9.3 జిపిఏ, మదిహ మెహరీన్ 9.2 సాధించగా, కె.నవదీప్ 8.2, ఎమ్‌డి ముస్తఫీజుద్దీన్ 7.2 ఎమ్‌డి ఫురాన్ 6.7 జిపిఏ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ జాహెద్ అలీ, ప్రిన్సిపల్ గౌహర్ తబస్సుమ్ అభినందించారు.

షైన్ హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ - బోనకల్



మండల కేంద్రంలోగల షైన్ హైస్కూల్ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో ప్రభంజనం సృష్టించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల స్థాయిలో మండల స్థాయిలో షైన్ హైస్కూల్ విద్యార్థిని సిహెచ్ నివేదిత 9.8 జీపీఏ సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ పాఠశాల నుంచి 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఒక్కరు మాత్రమే ఫెయిల్ అయ్యారు. నలుగురు విద్యార్థులు 9.5 జిపిఎస్ సాధించి అగ్రభాగాన నిలిచారు. వి.లహరి, సిహెచ్ సౌమ్య, జి కావ్య, బి శ్రీనిధి 9.5 జిపిఎస్ సాధించారు. మండల స్థాయిలో సిహెచ్ నివేదిత ప్రథమ స్థానం సాధించడం పట్ల ఆ పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్ ఎర్రమాల సంజీవరెడ్డి ప్రధానోపాధ్యాయుడు పుచ్చకాయల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా 9.5 జిపిఎస్ సాధించిన నలుగురు విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తీర్ణ సాధించిన ప్రతి విద్యార్థికి వారు అభినందనలు తెలిపారు.

దమ్మపేటలో 99.72 శాతం ఉత్తీర్ణత

- 15 పాఠశాలల్లో 100 శాతం పాసైన విద్యార్థులు
- ఎంఈఓ కీసరి లక్ష్మి

నవతెలంగాణ-దమ్మపేట

10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలో 99.72 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ఎంఈఓ కీసరి లక్ష్మి తెలిపారు. మండలంలో 17 ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలకు గాను మొత్తం 723 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం ఇద్దరు ఫెయిల్ కాగా 721 మంది పాస్ అయ్యారు. దీంతో 99.72శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు. ఇందులో తెలుగు మీడియం విద్యార్థులు 418 మందికి గాను 416 మంది పాస్ కాగా, ఇంగ్లీష్ మీడియంలో 305 మందికి 305 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సూరన్ సోఫియా 9.8 గ్రేడ్ పాయింట్‌లు, నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి సుభాష్ కుమార్ 9.8 గ్రేడ్ పాయింట్‌లు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ఎంఇఓ ఈ సందర్భంగా అభినందించారు.

పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య

నవతెలంగాణ -దుమ్ముగూడెం

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాం నాయక్ గెలిపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, డీసీసీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం లక్ష్మీనగరం మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నాయక్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ రామకృష్ణ, నియోజకవర్గం కోఆర్డినేటర్ నల్లపు దుర్గ ప్రసాద్ రావు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్, సీనియర్ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, సందీప్ రెడ్డి, మండల యువజన నాయకులు సిద్ధి ప్రవీణ్ పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన జడ్జి దేవరపల్లి

నవతెలంగాణ-ఇల్లందు



ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును మంగళవారం సందర్శించారు. అనంతరం ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. జడ్జితో వెంట సబ్ జైల్ సూపరెంటెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజరంగ రాజు, సబ్ జైల్ సిబ్బంది శోభన్, శాంతి స్వరూప్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రోడ్ షోకు తరలి వెళ్లిన జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ -బూర్గంపాడు

ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితల గెలుపును కాంక్షిస్తూ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి బూర్గంపాడు జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పార్టీ నేతలతో కలిసి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, సారపాక టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పోడియం ముత్యాలమ్మ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మధు

నవతెలంగాణ-ఇల్లందు



పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఆర్ఎస్ఎస్, బీజేపీని ఓడించాలని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న సీపీఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని సీపీఐ (ఎమ్-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు ఎండి. రాసుద్దిన్, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ఎన్నికల జనరల్ బాడీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసిందని విమర్శించారు. ఇల్లెందు పట్టణ ఎన్నికల స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కొక్కు సారంగపాణి, కో కన్వీనర్ కొండపల్లి శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల స్టీరింగ్ కమిటీ కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు, కో కన్వీనర్ మోకాళ్ళ రమేష్ నాయకులు చింత ఉదయ్, మోకాళ్ళ కృష్ణ, పాల్గొన్నారు.

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- అంబుజమాడ్ అడవుల్లో ఎదురుకాల్పులు
- ముగ్గురు మహిళా మావోయిస్టులతో
- సహా 10 మంది మృతి
- నారాయణపూర్ కాంకేర్ జిల్లాల
- సరిహద్దు దండకారణ్యంలో ఘటన

నవతెలంగాణ-చెర్ల





ఈనెల 16న జరిగిన ఎన్‌కౌంటర్ మరువక ముందే మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. కాంకేర్ అడవుల్లో 29 మంది మావోయిస్టులు మృత్యువాత పడిన ఘటన మర్చిపోకముందే సరిహద్దు ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన టెక్మెటా, కాకూర్ ఆదివాసీ గ్రామ సమీప అంబుజమాడ్ దండకారణ్యంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో రాత్రి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 10 మంది మావోయిస్టుల మృతి చెందారు. ఘటన స్థలం నుండి పోలీస్ అధికారులు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఒక ఏకే 47 ఒక ఐఎన్ఎస్ ఏఎస్ రైఫిల్‌తో సహా భారీ మొత్తంలో ఆయుధాలు/మందుగుండు సామగ్రి/పేలుడు పదార్థాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం డీఆర్‌జీఎస్ టిఎఫ్ జవాన్ల ఉమ్మడి బృందం నారాయణపూర్/కాంకేర్ సరిహద్దు ప్రాంతంలోని అబుజ్‌మద్‌లో నక్సల్ ఆపరేషన్ కోసం కూమింగ్ ప్రారంభించారు. అలా వెతుకుతూ ఉన్న సమయంలో, మంగళవారం ఉదయం 6 సమయంలో టెక్మెటా కాకూర్ గ్రామం మధ్య అడవిలో జవాన్లకు మావోయిస్టులకు మధ్య భీకర పోరు జరిగింది. ఎన్‌కౌంటర్ తర్వాత సంఘటన స్థలంలో శోధిస్తున్న సమయంలో, ముగ్గురు మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 10 మంది మావోయిస్టు క్యాడర్‌ల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజి సుందర్ రాజ్ పి ధ్రువీకరించారు.

పది ఫలితాల్లో చర్ల విద్యార్థుల ప్రభంజనం

- 86 శాతం ఉత్తీర్ణత... గత ఏడాదితో పోలిస్తే 37% అధికం
- ప్రయివేటు పాఠశాలలతో పోటీపడ్డ ప్రభుత్వ పాఠశాలలు
- పది జీపీఏ సాధించిన గురుదేవ్ విద్యాలయం
- విద్యార్థులను అభినందించిన ప్రముఖులు

నవతెలంగాణ-చర్ల

పది ఫలితాల్లో ఏజెన్సీ ప్రాంతమైన చర్ల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారని పలువురు విద్యా విశ్లేషకులు ఆనందం వ్యక్తపుచుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 11 పాఠశాలలో చదివిన 331 మంది విద్యార్థులకు గాను 299 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతాడాది కేవలం 49 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది మండల వ్యాప్తంగా 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో పాటు స్థానిక గురుదేవ్ విద్యాలయంలో చదివిన విద్యార్థులు 10 జీపీఏ సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో గరిగిపాటి మహేశ్వరి నిలవడంతో పాటు 9.8 జీపీఏ చింతూరి జ్ఞాన సాయి తేజ, బీమా గొని జాహ్నవి 9.7 సాధించారు. రాహుల్ విజ్ఞాన విద్యాలయంలో 18 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించి సత్ఫలితాలను అందించారు. అయితే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మండలంలోని చిన్న







మిడిసి లేరు జడ్పీ హైస్కూల్, కుదునూరు జడ్పీ సెకండరీ స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించగా జడ్పీజిహెచ్ఎస్ స్కూల్ చర్ల 91.67 ఏజిహెచ్ఎస్ పెద్ద మిడిసి లేరు 94.87 శాతం, కేజీబీవీ పాఠశాల చెర్ల 90 శాతం, జడ్పీ సెకండరీ స్కూల్ తెగడ 85.71 శాతం చొప్పున ఉత్తీర్ణత సాదించారు.



కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-పాల్వంచ

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. సోమవారం రాత్రి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ రోడ్డుషో, కార్నెర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొంగులేటి వారికి మూడు రంగుల కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరిపాటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌విఆర్‌కె ఆచార్యులు, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాపర్తి వెంకటాచారి, పాల్వంచ కో-ఆపరేటివ్ డైరెక్టర్లు కనగాల నారాయణ, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు తదితరులు వున్నారు.

చేపల చెరువులపై దృష్టి సారించాలి

- ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

నవతెలంగాణ-చర్ల

నిరుపేదలైన గిరిజన రైతులు జీవన భృతి పెంపొందించుకోవడానికి చేపల చెరువుల (ఫిష్ పాండ్) నిర్మాణం చేసుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం మండలంలోని లెనిన్ కాలనీకి చెందిన నిరుపేద గిరిజన రైతు కుంజ రాజేష్, కృష్ణ తమ సొంత పొలం ఒకవైపు వాలుగా ఉండి చేపల చెరువు నిర్మాణానికి అణువుగా ఉందని తనకు ఆర్థిక సహాయం కల్పిస్తే చేపల చెరువు నిర్మాణం చేపట్టి జీవనోపాధి కల్పించుకుంటానని పిఓ దృష్టికి తీసుకురాగా చేపల చెరువు నిర్మాణానికి సంబంధించిన పొలాన్ని ఆయన పరిశీలించి ఆర్థిక సహాయం అందిస్తానని రైతుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి అశోక్ ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

10 ఫలితాలలో రూప హైస్కూల్ జయకేతనం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్





తెలంగాణ ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో పట్టణానికి చెందిన రూపా హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురేశారు. ఐశ్వర్య 9.8, హర్షిత్ 9.7, యశ్వంత్ 9.2, హశరథ్ 9.2, రుతిక 9.0, నోహిత 9.0, జీపీఏ సాధించడమే కాక 100% ఉత్తీర్ణత సాధించి మరోసారి విజయకేతనం ఎగిరేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ ముని కేశవ్ మహాలక్ష్మిలు మాట్లాడుతూ.. రూప స్కూల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఆ ఫలితంగానే 10 ఫలితాలలో విజయకేతనం ఎగిరేసామని అన్నారు. భద్రాచలం పరిసర ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రూపా ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేశామని దాన్ని అనుగుణంగానే విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ విజయంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

- అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై అలసత్వం తగదు

నవతెలంగాణ-పాల్వంచ రూరల్

అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మే 13న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉండాలని ఎంపీడీఓ సూచిస్తూ..మంగళవారం పాల్వంచ మండలం రేగుల గూడెం, మల్లారం, ఉలవనూరు, మందరకలపాడు, సత్యనారాయణపురం, కారే గట్టు ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జరుగుతున్న పనులు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు ఏర్పాట్లు వారం రోజులలో పూర్తి చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బొగ్గ నారాయణ, కార్యదర్శులు రాజు, రమేష్, ప్రభాకర్, రణధీర్, సతీష్, మంగ, నరేష్‌లు పాల్గొన్నారు.

సత్తా చాటిన సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



10 ఫలితాల్లో భద్రాచలం సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ 10/10 జీపీఏతో మరోసారి తన విజయ పరంపరను కొనసాగించిందని కే.అబ్రహం అన్నారు. ఆయన మాట్లాడుతూ మా విద్యార్థులు సిహెచ్.కౌశిక్ 10/10 జీపీఏ సాధించారన్నారు. అదేవిదంగా 9.8 జీపీఏ ఎన్.కిషన్ ఆదర్ష్, కె.రామానుజ హర్షితలు, 9.7 ఎండి.షిఫాసుల్తానా, 9.5 పి.వందన, 9.3 పి.అంబ్రీన్ ఖాన్, డి.దినేష్ కుమార్, ఎం.ప్రణీతి, ఎస్‌కె.సాధియా, 9.2 బి.శర్వాణి, బి.శివాని, 9.0 బి.ఐశ్వర్య, ఎస్.హర్షిత, సిహెచ్.వేద చర్విత సాధించారన్నారు. 14 మంది 9 పైన జీపీఏ సాధించారు. మొత్తం 59 మంది విద్యార్థుల్లో 58 మంది విద్యార్థులు 98.3% ఉత్తీర్ణతతో సెంట్ ఫాల్స్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అబ్రహం, ప్రధానో పాధ్యాయురాలు రేవ, కె.రాధా మంజరి, డైరెక్టర్లు కె.రాజేష్, డాక్టర్ కె.అలీనా శాంతి, ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు, సహకరిం చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.

మెయిన్ రోడ్ హైస్కూల్లో 90.32 శాతం ఉత్తీర్ణత

- అభినందించిన ప్రధానోపాధ్యాయులు టీవీఆర్ ఎన్ స్వామి

నవతెలంగాణ-ఇల్లందు



ప్రభుత్వ మెయిన్ రోడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో విజయదుంతుభి మోగించారు. 31 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా 28 ఉత్తీర్ణత సాధించారు. ఎస్కే.ఫర్ హాజ్ 9.8 జీపీఏ సాధించి పట్ట ణంలో గుర్తింపు పొందారు. మాధవ కృష్ణ, మణికంఠ 8.5 జీపీఏ సాధించారు. నిశాంత్ పాషా, వి.త్రినిష, పి.అబ్బయ్య 7.7 జీపీఏ సాధించారు. ఈ సందర్భ ంగా జరిగిన కార్యక్రమంలో మెయిన్ రోడ్డు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు టీవీఆర్ ఎన్ స్వామి విద్యార్థులను అభినందించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించిన ఎంవీ గూడెం పాఠశాల

- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-అశ్వారావుపేట



పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో మండలంలోని మామిళ్ళవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తం 26 మంది పరీక్షలు రాయగా 26 ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఇరువురు బాలికలు మద్దాల కిరణ్మయి, యర్రగొర్ల ప్రియా శ్రావ్య, చిమటబోయిన తేజ సంజయ్‌లు 8.7 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పొన్నగంటి ప్రసాద్ రావుతో సహా బోధనా సిబ్బంది అభినందించారు.

ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- రోజుకు రూ.600 కూలి ఇవ్వాలి

నవతెలంగాణ-ఇల్లందు



ఉపాధి హామీ పనిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని, పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పునుకుంటున్నదని ప్రజాపంథా కొమరారం ఏరియా కమిటీ కార్యదర్శి శ్రీరామ్ కోటయ్య, నాయకులు జూకంటి గాంధీలు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పోలారం గ్రామంలోని పాత చెరువులో ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి, మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.600 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు శంకర్, ముత్తక్క, పోలారం సేల్ కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో వికసించిన జ్యోతి హై స్కూల్ విద్య కుసుమాలు

- మరోసారి సత్తా చాటిన విద్యార్థులు
- విద్యార్థి, అధ్యాపకుల సమిష్టి కృషి ఈ విజయం
- జ్యోతి హై స్కూల్ ప్రిన్సిపాల్, చైర్మెన్ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం 2024 పదవ తరగతి ఫలితాల్లో భద్రాచలం పట్టణంలోని జ్యోతి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రిన్సిపాల్, చైర్మెన్ శ్రీధర్ రెడ్డి గుర్తు చేశారు. జ్యోతి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు వి.పల్లవి 9.8, జి.భార్గవి సింధు 9.8 జీపీఏ సాధించారని, పి.భవ్య సాయి సింధు, యూ.ఐశ్వర్య ఎస్.కె రిషద్‌లు 9.5 జీపీఏ గ్రేడ్లు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. 8.8 జీపీఏ కూడా అనేకమంది విద్యార్థులు సాధించారని, జ్యోతి హై స్కూల్ విద్యాసంస్థ మరెన్నో ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి విజయానికి కారుకులైన అద్యాపిక, అధ్యాపకులతో పాటు తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
ధన్యవాదాలు తెలిపారు.

సత్తా చాటిన సుదిమల్ల గిరిజన సంక్షేమ గురుకుల బాలికలు

- 9.7 జీపీఏ, 98.8 శాతం ఉత్తీర్ణత
- అభినందించిన ప్రిన్సిపాల్ అరుణ కుమారి

నవతెలంగాణ-ఇల్లందు

మండలంలోని సుదిమల్ల గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో విద్యార్థినీలు సత్తా చాటారు. బి.సాయి రజని 9.7 జీపీఏ సాధించి అభినం దనలు అందుకున్నది. గురుకులంలో మొత్తం 83 మంది పరీక్షలు రాయగా 82 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత 98.8 శాతంగా ఉంది. బి.శ్రావణి, టి.వెన్నెల 9.5 జీపీఏ, అంజలి 9.2, సిహెచ్ తారకేశ్వరి, జి.మమత, జి.సంజన 9 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, వైస్ ప్రిన్సిపాల్ షాజహాన్, కవిత విద్యార్థులకు స్వీట్లు పంచి అభినందించారు. 98.8 శాతం ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన అధ్యాపక వర్గానికి, సిబ్బందికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటి సమస్య పైన స్పందించిన ఎంపీఓ

నవతెలంగాణ-పినపాక



ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా చూస్తామని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. పినపాక మండలం ఈ.బయ్యారం, పోతిరెడ్డిపల్లి, జగ్గారం, టీ కొత్తగూడెం గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రధాన రహదారి మసీదు ఎదురుగా భగీరథ పైప్లైన్ లేకపోవటంతో తాగునీరుకి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే పైప్ లైన్ వేయడానికి పూనుకున్నారు. జేసీబీ సహాయంతో స్థానిక సెక్రటరీని పిలిచి పైప్లైన్ పనులను చేపట్టారు. 24 గంటల్లో తాగునీరు అందిస్తామని తెలిపారు. గ్రామాలలో తాగునీరు సమస్య ఉంటే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-దమ్మపేట



త్యాగాలకు మారు పేరు అయిన దేశం కోసం ప్రాణాలను సైతం పోగొట్టుకున్న ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ కార్యకర్తలు లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతుల సంక్షేమ అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్ ఇంటివద్ద స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన దమ్మపేట మండలం, అశ్వారావుపేట మండలం, ములకలపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి రెండు సార్లు ప్రధానమంత్రి పదవి వరించినా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికి ఆ పదవిని తృణ ప్రాయంగా భావించి త్యాగం చేసిన ఘనత రాజీవ్‌గాంధీ కుటుంబానికే దక్కిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం సస్యశ్యామలంగా పార్టీలకు అతీతంగా రైతులు సుభిక్షంగా ఉండాలంటే కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండాలని గత రెండు విడతలుగా జరిగిన పోలింగ్‌లో ఇండియా కూటమినే ముందంజలో ఉందని ఆ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దృష్టిలో ఉంచుకొని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘు రామరెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత అసెంబ్లీలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ తీసుకువచ్చే బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందని ఆయన వివరించారు.

స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ సమన్వయంతో అందరిని ముందుకు తీసుకువెళు న్నారని ఆదినారాయణ సేవలను మరింత ఉపయోగించుకోవాలని మండల కమిటీలు, గ్రామ కమిటీలు త్వరితగతిన నియమించుకోవాలని అభివృద్ధికి సంబంధించిన విషయం తనకు వదిలేయాలని అభివృద్ధి అంటే ఏమిటో గతంలో తాను చేసి చూపించానని అభివృద్ధి విషయంలో అశ్వారావుపేట నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిపే విధంగా తాను కృషి చేస్తానని కార్యకర్తలు, నాయకులు ఎటువంటి పొరపచ్చాలు లేకుండా సమన్వయంతో పనిచేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సత్తా ఢిల్లీలో మారుమోగేలా చేయాలని ఇది మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తన పదవి తాను చేసుకుంటూ పోతానని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తానని తనకు ఈ ప్రాంత ప్రజా ఆశీర్వద బలం వలన నలుగురు ముఖ్యమంత్రుల వద్ద తాను మంత్రిగా పనిచేసే అదృష్టం కలిగిందని ప్రజా సమస్యలు ఎన్నడూ విస్మరించకూడదని రాబోవు ఆగస్టు 15 కల్లా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని భరోసా ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మంత్రి తుమ్మల సలహాలు, సూచనలు పాటిస్తూ కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకు కొనసాగుతానని పార్టీ కార్యకర్తలు సమస్యలను తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని ఇప్పటికే నియజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలపై తాను దృష్టి సారించానని రామ సహాయంకు అశ్వారావుపేట నియోజకవర్గ నుండి 50వేల పై చిలుకు ఓట్ల మెజార్టీ వచ్చే విధంగా మనందరం కష్టపడదామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, అమర్‌నాద్, బండి భాస్కరరావు, గుత్తా రాజ, కొయ్యల అచ్యుతరావు, కూకలకుంట రమేష్, దొడ్డా సత్యనారాయణ, కెవి సత్యనారాయణ గౌడ్, అడపా రాంబాబు, మూడు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని ఓడించాలి

- ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్‌కు ఓటు వేయాలి
- ప్రపంచ కార్మిక, కర్షక దినోత్సవం మేడే వాడ వాడలా జరపుదాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే

నవతెలంగాణ-ఇల్లందు



మే 13న జరిగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరి భవన్‌లో మండల కమిటీ సమావేశం నిర్వహించగాఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలలో భువనగిరిలో మాత్రమే సీపీఐ(ఎం) పోటీ చేస్తున్నదని, మిగతా 16పార్లమెంట్ స్థానాలలో ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని అన్నారు. ఆ ప్రకారమే సీపీఐ(ఎం) మండల కమిటీ పార్టీ శ్రేణులకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

ప్రపంచ కార్మిక, కర్షక దినోత్సవం మేడే వాడ వాడలా జరపుదాం

వాడవాడలా మే డే ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ పిలుపునిచ్చారు. 2024 మేడే 138వ మేడే కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలు అవలంభిస్తున్న బీజేపీ నరేంద్రమోడీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశానికి కూకట్ల శంకర్ అధ్యక్షత వహించారు. ఇందులో పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబి, సభ్యులు ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, మదారపు వెంకటేశ్వర్లు, ఖాదర్, లక్ష్మీ, సర్వస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో సత్తా చాటిన సాయి ఎక్సలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థిని గీత ఉజ్వల దేవి

నవతెలంగాణ-జూలూరుపాడు



మండలం కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు ఒకటవ తరగతి నుంచి నాలుగో తరగతి వరకు చదివి అదే పాఠశాలలో గురుకులంలో సీటుకై శిక్షణ పొంది భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో సీటు సాధించిన పాపకొల్లు గ్రామానికి చెందిన మధ్య తరగతి దంపతులు ధరావత్ నాగేశ్వరరావు-జయ దంపతుల గిరిజన బిడ్డ గీత ఉజ్వల దేవి పదవ తరగతిలో 9.2 జీపీఏతో సత్తా చాటింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన గీత ఉజ్వల దేవిని ఎక్సలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శారదాదేవి, డైరెక్టర్లు హుస్సేన్, పుల్లారావు, శివ కుమారి, భద్రం, నర్సింహారావు, ఉపాద్యాయ బృందం నబీనా, సత్యావతి, అనిత, దుర్గా భవాని, సింధు, జమున, మణిదీప్, కుమార్, కృష్ణయ్య, సరిత, కళ్యాణి, సాహితి, భాను, శాంతమ్మ, భారతమ్మ భార్గవి తదితరులు అభినందించారు.

మార్గదర్శిని విద్యార్థుల ప్రభంజనం

- 198 శాతం ఉత్తీర్ణత 9.8 జీపీఏ
- అభినందించిన యాజమాన్యం

నవతెలంగాణ-ఇల్లందు




ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. మొత్తం విద్యార్థులు 88 పరీక్షలు రాయగా 86 మంది ఉత్తీర్ణత సాధించారు. గ్రేడ్ పాయింట్లవారిగా ఎ.అభిజ్ఞ 9.8 జీపీఏ, ఎం.సిద్ధార్థ 9.7, పి.గంగోత్రి 9.5, ఏ.నందిత్ చక్రవర్తి 9.3, వి.చరణ్ సాయి 9.3, ఏ.నాగసాయి గణ రోహిత్ 9.2, కె.లక్ష్మీ నీరజ్ 9.0, సిహెచ్.యశ్వంత్ 9.0, నిఖిల్ ప్రజాపత్ 9.0, ఎస్.సంజన 9.0, బీ.సుమ హర్షిత 9.0, బి.తిలక్ నాయక్ 9.0, కె.సాయిచంద్ 9.0, డి.లహరిక 9.0 సాధించారు. 9 పాయింట్లకు పైగా సాధించిన విద్యార్థులకు, ఉత్తీర్ణులైన అందరికీ పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలియజేసింది.

రెండేండ్ల కాల పరిమితికే గుర్తింపు పత్రం ఇవ్వాలి

- 12 యూనియన్ల డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడెం



సింగరేణిలో ఎన్నికలకు ముందే రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎన్నికలు నిర్వహించాలని సెంట్రల్ లేబర్ కమిషనర్ అండ్ డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో పాటు మెజారిటీ సంఘాలు నిర్ణయం మేరకు సింగరేణిలో ఏడవదఫా గుర్తింపు సంఘ ఎన్నికలు 27 డిసెంబర్ 2023న జరిగాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి డైరెక్టర్ (పా)కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడారు. ఎన్నికల్లో మెజార్టీగా ఓట్లు వచ్చిన ఏఐటీయూసీకి గుర్తింపు సంఘంగా సర్టిఫికెట్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యానికి డిప్యూటీ లేబర్ కమిషనర్ లెటర్ రాసినట్టు తెలిపారు. కానీ నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు గుర్తింపు పత్రం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మెజారిటీ యూనియన్ల అభిప్రాయాలను రెండు సంవత్సరాల కాల పరిమితికి అంగీకరించే సంఘాల లిఖితపూర్వక అభిప్రాయాన్ని కోరగా 15 సంఘాలలో 12 సంఘాలు అంగీకరించాయని తెలిపారు. ఈ మెమోరండంను సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ హైదరాబాద్‌కి పంపించినట్టు తెలిపారు. జనరల్ మేనేజర్ ఐఆర్ అండ్ పీఎం హనుమంతరావుకి కూడా మెమోరండం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన 12 సంఘాల నాయకులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. ప్రత్యేకంగా గెలిచిన ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్ బాబు, కూరపాటి సమ్మయ్య, సూరం ఐలయ్య, నాజర్ తదితరులు పాల్గొన్నారు.



రఘురామి రెడ్డి గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదు

- కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని అందిస్తాం
- కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరోక్షంగా సహకరించే ఏ శక్తి అడ్డుకోలేదని ఎమ్మెల్యే, రాష్ట్ర సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో జరిగిన కాంగ్రెస్, సీపీఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం నుంచి రఘురామి రెడ్డికి లక్ష మెజారిటీ అందించే లక్ష్యంతో కాంగ్రెస్, కృమునిస్టు కర్యకర్తలు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, కొత్వాల శ్రీనివాస్, కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెవిఎస్.చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం

- రాజపురం పాఠశాల 10/10 / జీపీఏ

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల ఫలితాలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి చూపించారు. మండల పరిధిలోని ముడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, రెండు గురుకుల పాఠశాల వున్నాయి. రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10/10 మంది పాస్ అయి 100 శాతం ఫలితాలు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా గురుకుల బాలికల పాఠశాలలో 79 మందికి గాను 78 పాస్ అయినారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 37 మందికి 36 మంది, అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 47 మందికి 44 మంది, యర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 53 మందికి గాను 46 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మడలంలో 302 మందికి 289 మంది పాస్ అయినారు. బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని అలేఖ్య, కీర్తన 9.5 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించారు. సాంఘిక సంక్షేమ బాలురు పాఠశాలలో విద్యార్థి సారయ్య 9 పాయింట్లుతో ద్వితీయ స్థానం సాధించాడు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని ఉదయ్ శ్రీ 8.7 సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎంతో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకు వచ్చారు అని ప్రతి ఒక్క విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా మండలంలో రాజపురం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ చల్లా భాస్కర్ ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు 100కి 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేసి ఉత్తమ ఫలితాలు మండలంలో చూపించడంతో పలువురు గ్రామ ప్రజలు హెడ్మాస్టర్‌కి ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పది ఫలితాల్లో గురుకులాల సత్తా..

నవతెలంగాణ-పాల్వంచ రూరల్



పది ఫలితాల్లో పాల్వంచ వ్యాప్తంగా రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) పాల్వంచ, ట్రైబల్ వెల్ఫేర్ కిన్నెరసాని డ్యాం సైట్ పాఠశాలలతో పాటు ఆశ్రమ హై స్కూల్ ఉలవనూర్ (బాలికలు) పాఠశాలలో 54 మందికి గానూ 52 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ 96.3% సాధించాలరని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు)లో 50 మందికి 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 94 గా నమోదయింది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలురు), సోమల గూడెంలో 75 మందికి 69 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 92గా ప్రధానాచార్యులు కే.వెంకటేశ్వర్లు తెలిపారు.

పాఠశాల వారీగా వివరాలు..జడ్పీహెచ్ఎస్ పునుకులలో 16కి 9 మంది, మహాత్మ జ్యోతిబాఫూలే (బాలికలు) పాఠశాలలో 68కి 61 మంది ఉత్తీర్ణత సాధించారు. నవభారత్ పాఠశాలలో 50కి 36 మంది, జడ్పీహెచ్ఎస్ కొమ్ముగూడెంలో 29కి 23, జడ్పిఎస్ఎస్ నాగారంలో 22కు 14 మంది, జడ్పీఎస్ఎస్ పాల్వంచలో 145కి 98 మంది, జెడ్పీఎస్ఎస్ కేటీపీఎస్‌లో 22కు 17 మంది, జడ్పీఎస్ఎస్ పాండురంగాపురంలో 44కు 33 మంది, ఆశ్రమ హై స్కూల్ కిన్నెరసానిలో 54కి 48 మంది, జడ్పీఎస్ఎస్ యానంబైల్ పాఠశాలలో 20కి 18 మంది విద్యార్థులు పాసయ్యారు. జడ్పీహెచ్ఎస్ జగన్నాథపురంలో 37కి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం కంటే ఇంగ్లీష్ మీడియంలోనే ఉత్తీర్ణత శాతం పెరిగినట్లు విద్యాశాఖ గణాంకాలను బట్టి చూస్తే తెలుస్తోంది.

శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామకృష్ణ విద్యాలయంలో విద్యా సంవత్సరానికి గాను తమ విద్యా సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ తెలిపారు. మా విద్యాసంస్థలో వందకి వంద శాతం ఫలితాలు సాధించామన్నారు. జీపీఏ గ్రేడ్లలో తమ పాఠశాల విద్యార్థులు సిహెచ్ దర్శిని 9.3, దేవిశ్రీ 8.8, ఎల్.లక్ష్మీ ప్రసన్న 8.5, సిద్ధార్థ ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఇంతటి విజయానికి సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక

సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడను కలిసిన కేసీఆర్

నవతెలంగాణ-ఖమ్మం



సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావును బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ఖమ్మంలోని వారి నివాసంకు వెళ్లి పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పువ్వాడ నాగేశ్వరరావు కేసీఆర్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు. కేసిఆర్ వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు

నవతెలంగాణ-ఖమ్మం

లోక్‌సభ సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గానికి సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తమకు తెలియజేయాలని ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ (వ్యయ పరిశీలకులు) అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్లు ఫోన్ నెంబర్. 9398560944 శంకర నంద్ మిశ్రా, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లు 9398559986లను ఫిర్యాదు కోసం సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల్లో వ్యయానికి సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ గెస్ట్ హౌజ్‌లో అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. తమకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

- సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జీ కోల్టే

నవతెలంగాణ-ఖమ్మం



అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జీ కోల్టే, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ. గౌతమ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బీజీఎస్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో పీవో, ఏపీవో, ఓపివోలకు విధులపై చేపట్టిన శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవో, ఏపీవో, ఓపివోలు ఒక టీమ్‌ల పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్‌ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు, దీనితో, ఆయా సిబ్బంది, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటుహక్కు ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు ఎల్. రాజేందర్, మధు, మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ నోడల్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పిలిస్తే పలుకుతా...మీలో ఒకడిని ఆశీర్వదించండి

- ఆటోవాలాగా నామ
- ఖమ్మం బస్టాండ్‌లో నామ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం



బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆటోవాలాగా మారారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్‌కు పోయి ప్రయాణీకులను, ఆటోవాలాలను కలిసి, ఓట్లు అభ్యర్థించారు. పిలిస్తే పలుకుతాను ..మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అండగా ఉండి అదుకుంటాను..మీ వాడిని మీలో ఒకడిని... ఆశీర్వదించండటూ నామ వారితో మమేకమయ్యారు. మీ అందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్‌కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న రోజువారీ కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్ధించారు.

ఆటోవాలాగా నామ...

నామ నాగేశ్వరరావు స్వయంగా ఆటో నడిపి వారితో మమేకమయ్యారు. ఆటో డ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు. అనంతరం నామ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామతో ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు తమ సమస్యలను నామకి వివరించి, కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని నామ కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మం, గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామ భవ్య తేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు, నాయకులు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన పొన్నం

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన కొమ్ము మస్తాను, రాజామణి దంపతుల ప్రథమ కుమారుడు మాధవరావు, భవాని ల వివాహ వేడుకకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మంగళవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఏడునూతల లక్ష్మణరావు, లక్ష్మీపురం ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, మాజీ సర్పంచ్ లు మాదినేని నారాయణ, కొమ్ము కమలమ్మ, మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు పొన్నం రాంబాబు, కళ్యాణపు బుచ్చయ్య, కారంగుల చంద్రయ్య, కోట కాటయ్య, ఏసుపోగు బాబు, కొత్తపల్లి జాను, వల్లం కొండ వెంకటేశ్వర్లు, కొత్తపల్లి జాను, కొమ్ము స్వామిదాసు, కొమ్ము చిన్న నరసయ్య వైయస్సార్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్ తదితరులు పాల్గొన్నారు.

బొర్రా వెంకటేశ్వర్లుకు నివాళి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు 3వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మెన్ బొర్రా రాజశేఖర్, మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దార్నా రాజశేఖర్, పొదిల హరినాథ్, ఫణితి సైదులు, కోసూరి శ్రీనివాసరావు, గరిడేపల్లి కిషోర్, బోళ్ల గంగారావు, మచ్చా రామారావు, సయ్యద్ అన్వర్, రెచర్ల సత్యం, జాలది రామకృష్ణ, పల్లపు కొండలు పోల శ్రీను, కొనకంచి మోషే, సూర్యదేవర శ్రీధర్, పమ్మి అశోక్, నాళ్ళ రమేష్, దార్ల శేఖర్, ఊరుకొండ శ్రీను, కరిసే తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా సురేందర్ మనియార్

నవతెలంగాణ-కారేపల్లి

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా కారేపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారి సురేందర్‌మనియర్ నియమితులైనారు. దీనికి సంబంధించి నియామకపత్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదిగా అందుకున్నారు. కారేపల్లికి చెందిన సురేందర్ మనియార్ కుటుంబం కాంగ్రెస్ కుటుంబం కావటంతో పార్టీ కార్యక్రమాలలో సురేందర్ మనియార్ చురుకుగా పాల్గొంటున్నారు. సురేందర్ మనియార్ సేవలను గుర్తించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు నియమించటానికి సిఫార్స్ చేసారు. తనను జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా నియమించటం పట్ల సురేంధర్ మనియార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సురేందర్‌మనియార్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు బానోత్ రాంమ్మూర్తి, మేదరి వీరప్రతాఫ్(టోనీ) లు అభినందలు తెలిపారు.

ఇందిరమ్మకు నివాళి

- ఎస్సై రామారావుకు జర్నలిస్టులు పరామర్శ

నవతెలంగాణ-కారేపల్లి

ఖమ్మం రూరల్ ఎస్సైగా పని చేస్తున్న పుష్పాల రామారావు మాతృమూర్తి ఇందిరమ్మ ఇటీవల మృతి చెందారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లిలోని ఎస్సై రామారావు ఇంటిని మంగళవారం సందర్శించిన కారేపల్లి మండల జర్నలిస్టులు ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎస్సైకు సానుభూతిని తెలిపారు. ఎస్సైను పరామర్శించిన వారిలో కారేపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధానకార్యదర్శి పగడాల నాగేశ్వరరావు, కోశాధికారి పాలిక శ్రీనివాస్, జర్నలిస్టులు జే.శ్రీనివాస్, డీ.కృష్ణ, గుడెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మైనారిటీ నాయకులు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లికి చెందిన మైనారిటీ నాయకులు షేక్ శంషుద్దీన్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాంధాస్‌నాయక్ సమక్షంలో పార్టీలో చేరారు. శంషుద్దీన్‌కు వైరా ఎమ్మెల్యే పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సింగరేణి మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, సీనియర్ నాయకులు సురేందర్ మనియార్, పాటి నరసయ్య మరియు మేదరి టోనీ పాల్గొన్నారు.

బీజేపీవి విద్వేష పూరిత రాజకీయాలు

- మోడీ, అమిత్షాలపై కేసు నమోదు చేయాలి
- కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ-ఖమ్మం



బీజేపీ విద్వేష పూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని, ఇది అత్యంత దురదృష్టకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని వ్యాఖ్యలు దిగజారుడు తనానికి అద్దం పడుతున్నాయని, ప్రధాన మంత్రి పదవి స్థాయిని మోడీ దిగజార్చారన్నారు. మోడీ పదేళ్ల కాలంలో ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోలేదన్నారు. ముస్లిం, హిందువుల మధ్య చిచ్చుపెట్టే అసత్య ప్రచారాలకు శ్రీకారం చుట్టారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని, రేవంత్‌రెడ్డిపై కేసు పెడితే మోడీ, అమిత్ లపై కూడా కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లోను ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కే.జానిమియా పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ల తనిఖీలో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

నవతెలంగాణ-వైరాటౌన్



ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గన్నవరం - నెమలి - దాచాపూరం టీ జంక్షన్ వద్ద గల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లను మంగళవారం పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, కేంద్ర బలగాలకు పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేయాలన్నారు. తనిఖీలో అక్రమ మద్యం, నగదు, మాదకద్రవ్యాలు వంటి అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు. తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు చెక్‌పోస్టులలో నిరంతరం 24 గంటల పాటు తనిఖీలు నిర్వహించాలన్నారు.

పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తు కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి మండలంలోని గోళ్లపాడు, తీర్థాల గుండాలతండా, మంగళగూడెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో స్థానికులు, పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన మెజార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆధిక్యత పెరగాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు బండి జగదీశ్, మద్ది వీరారెడ్డి, శ్రీనివాసరావు, అప్పారావు, వెంకటరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డికి మద్దతుగా ప్రచార కార్ స్టిక్కర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖమ్మం



కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఓయూ జెఏసి- టిఎస్ జేఏసీ విద్యార్థి నేతలు పూసల రమేష్, సాగబోయిన పాపారావు, డాక్టర్ మండ్ల రవి ఆధ్వర్యంలో మద్దతు తెలిపి ప్రచార కార్ స్టిక్కర్, బ్యానర్ మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మత రాజకీయాలను, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన కేసీఆర్‌ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీ.శ్రీనివాస్, లాలు, విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ నెలకొల్పాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి పీడీఎస్‌యూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.మస్తాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని, ఉన్నంత విద్యను అభివృద్ధి పరచాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్ తక్షణమే విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ ఫెయిల్ విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు

నవతెలంగాణ-సత్తుపల్లి

గత మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థినులకు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆదేశాల మేరకు నేడు (బుధవారం) నుంచి స్పెషల్ క్లాసులు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బీ.భాగ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఫెయిలైన ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి కోరారు.

చిన్నం శ్రీనివాసరావు పదవీ విరమణ

నవతెలంగాణ-మధిర

ప్రతిరోజు లేచింది మొదలు ఉరుకుల పరుగులతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే ఉద్యోగస్తుడు పదవీ విరమణ చెందిన తర్వాతనే భార్యా పిల్లలతో సంతోషకరమైన జీవితాన్ని కొనసాగిస్తారని, ఆనందకరమైన జీవితాన్ని అనుభవించడం అప్పటినుండే ప్రారంభమవుతుందని కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి, మధిర ఆర్ టీ సి డిపోలో సహాయ కంట్రోలర్ గా పనిచేస్తున్న చిన్నం శ్రీనివాసరావు పదవీ విరమణ వేడుక, డిపో మేనేజర్ డి.శంకరరావు ఆధ్వర్యంలో మంగళవారం మధిర డిపోలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బాలకోటేశ్వరరావు, సభ్యులు క్లబ్ తరపున చిన్నం శ్రీనివాసరావు దంపతులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు వేమూరి సునీల్, క్లబ్ బాధ్యులు టీ వి రెడ్డి, ఎర్రి వీరయ్య, అబ్బూరి రాజు, న్యాయవాది చావలి రామరాజు, వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరాంకుశం శ్రీనివాసరావు, కోశాధికారి కాజా శ్రీనివాసరావు, వాకర్స్ సభ్యులు నంబూరి శ్రీహరి, డోకుపర్తి సత్యంబాబు, మధిర డిపో ట్రాఫిక్ ఇన్ ఛార్జ్ డీసీఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-తల్లాడ

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును ఆకాంక్షిస్తూ తల్లాడలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, బస్సు యాత్రలో వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ పాల్గొన్నారు. సాయంత్రం మూడు గంటల నుండి అభిమానులు కార్యకర్తలు కేసీఆర్ కోసం రింగ్ రోడ్డు సెంటర్లో వేచి ఉన్నారు. వివిధ మండలాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకటలాల్, కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

మత్స్యకారుల మధ్య ఘర్షణ

పోలీస్ పహారా మధ్య చేపల వేట

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మత్స్యకారుల ఇరు వర్గాల మధ్య ఘర్షణ రావటంతో పోలీస్ పహారా మధ్య చేపల వేట కొనసాగిస్తున్న సంఘటన మండల పరిధిలోని కాకరవాయి మద్దుల చెరువులో చోటుచేసుకుంది. మత్స్యకారుల సొసైటీ సంఘం అధ్యక్షుడు మండలి ఎల్లయ్య తెలిపిన వివరాలు ప్రకారం కాకరవాయి మద్దుల చెరువు విస్తీర్ణం సుమారు 170 ఎకరాలు ఉండగా మత్స్యశాఖ సొసైటీ సంఘ సభ్యులు కాకరవాయి ముజాహి తిపురం గ్రామాలకు చెందిన సుమారు 90 మంది సభ్యులు ఉన్నారు. మద్దుల చెరువులో ఇరువర్గాల మధ్య ఘర్షణ రావటంతో గత నాలుగు సంవత్సరాల నుండి చేపల వేట కొనసాగించడం లేదు. ఈ క్రమంలో సంఘ అధ్యక్షుడు మండల ఎల్లయ్య చెరువులో నీళ్లు తగ్గిపోవడంతో చేపలు ఒత్తిడి పెరిగి చనిపోతాయని ఉద్దేశంతో మత్స్యశాఖ అధికారుల అనుమతితో ఇటీవల కాలంలో చేపలు వేట కొనసాగించేందుకు నిర్ణయించగా ఇరువు వర్గాల మధ్య ఘర్షణలో కొందరికి గాయాలు కాగా స్థానిక పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో మత్స్య శాఖ అధికారులు మత్స్యకార సంఘ సభ్యులకు ఘర్షణ రాకుండా పోలీస్ పహారా మధ్య మత్స్య శాఖ అధికారులు మద్దుల చెరువులో చేపల వేట కొనసాగించారు. మళ్లీ అధికారులు చెప్పేంతవరకు ఇరువర్గాలు చేపలు వేట కొనసాగించద్దని పోలీస్ మత్స్యశాఖ అధికారులు చెప్పినప్పటికీ కాకరవాయి గ్రామానికి చెందిన తావడబోయిన కృష్ణ అతని అనుచరులు రహస్యంగా మంగళవారం తెల్లవారుజామున చేపలు పట్టించి వాహనాలు ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించారని మండలి ఎల్లయ్య తరపున మత్స్యకారుల ప్రజలు ఆరోపిస్తున్నారు. మత్స్యశాఖ పోలీస్ అధికారులు చెప్పినప్పటికీ రహస్యంగా చేపలు పట్టడం ఏంటని మండలి యల్లయ్య మండిపడుతున్నాడు. మత్స్యశాఖ ఏడీ ఆంజనేయస్వామి తాడబోయిన కృష్ణ వర్గానికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెరువులో టన్నుల కొద్ది చేప చనిపోతే గుంత తీసి చేపలను పూడ్చి పెట్టారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యశాఖ ప్రజలకు జీవన ఆధారమైన చేపలు కట్టేందుకు అధికారులు సహకరించాలని రహస్యంగా చేపలు పట్టించిన తడబోయిన కృష్ణ పై చర్యలు తీసుకోవాలని మండలి ఎల్లయ్య డిమాండ్ చేశారు.

తాటిచెట్టు కిందపడి కల్లుగీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-ముదిగొండ



తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా భూమిలో ఉన్న చెట్టుకు చెట్టే వేళ్ళతో సహా పెగిలించుకొని కిందపడటంతో చెట్టు పైనున్న గీత కార్మికుడు నేలపై పడి తీవ్ర గాయాలలై మృతి చెందిన సంఘటన మండల పరిధిలో బాణాపురం గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బాణాపురం గ్రామానికి చెందిన మరికంటి నాగేశ్వరరావు (60) కల్లుగీత కార్మికుడుగా జీవనం సాగిస్తున్నారు. రోజువారి దినచర్యలో భాగంగా కల్లు గీసేందుకు గ్రామ సమీపాన చెరువు కట్టకు ఉన్న తాటి చెట్టు ఎక్కెందుకు వెళ్లి తాటికల్లు తీసి కొంతమంది కల్లు ప్రియులకు పోసి మరో తాటిచెట్టు ఎక్కటానికి వెళ్లిన నాగేశ్వరరావు చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా అప్పటికే వేర్లు కుళ్లిపోయి, భూమిలో ఉన్న తాటి చెట్టు ఒక్కసారిగా పెగిలించుకొని కింద పడటంతో నాగేశ్వరరావు నేలపై పడటంతో తీవ్రగాయాలై సంఘటన స్థలములోనే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటిచెట్లపై నుండి కింద పడి మృతి చెందిన సందర్భాలు అనేకం, మొదటిసారి ఇక్కడ మాత్రం భూమిలో ఉన్న చెట్టుకు చెట్టే వేళ్ళతో సహా కిందపడి గీత కార్మికుడు మృతి చెందటం గమనార్హం.

ఆటోను ఢీకొన్న లారీ

ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఆటోను లారీ ఢీకొట్టగా ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటనపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వెంకటగిరి గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీకి చెందిన గోసు గోపయ్య(42) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఆటో తీసుకొని ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. రాత్రి ఖమ్మం నుంచి వెంకటగిరి వస్తుండగా మార్గమధ్యలో వెంకటగిరి క్రాస్ రోడ్డు వద్ద ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో ఆటో డ్రైవర్ గోపయ్య తీవ్ర గాయాలపాలయ్యాడు. గాయపడ్డ గోపయ్యను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందాడు. సంఘటనపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ పుష్ కుమార్ తెలిపారు.

పాస్టర్ ఫెలోషిప్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఎర్రుపాలెం

మండల పాస్టర్ ఫేలోషిఫ్ ఎన్నికను తిమోతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో గల దైవ స్వరూపి మందిరంలో పాస్టర్ ఫేలోషిఫ్ సొసైటి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా పాస్టర్ జే.సామ్యెల్, కార్యదర్శిగా సంసోను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోసేపు, సుదీర్, బాబురావు, సైమాన్, ప్రభు దాస్, సామ్యేల్‌ను నూతన కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు.

పంట అవశేషాలు కాల్చకండి

- వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి
- మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ధి సరిత

నవతెలంగాణ - బోనకల్



మొక్కజొన్న, వరి పంట కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా అంతర పంటల సాగుకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులు క్షేత్ర స్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సర్వశుద్ధి సరిత రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయన్నారు. నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాక, భూమిలో సారంతగ్గిపోవడం, వాయుకాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నా యన్నారు. ముఖ్యంగా ఎండ కాలంలో అవశేషాలు కాల్చి వేయడంతో భారీ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయన్నారు. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందన్నారు. ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి పంట దిగుబడి తగ్గుతుంది అన్నారు. భూమికి పీచు పదార్థంగా ఉపయోపగడే అవశేషాలు కాలిపోతాయన్నారు. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయన్నారు. మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందన్నారు. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయన్నారు. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముందన్నారు. పంట అవశేషాలు నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో ముగిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయన్నారు. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందన్నారు. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవు తుందన్నారు. మొక్కలకు 2 శాతం నత్రజని(యూరియా), 4 శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మధాతువులు పంటకు మేలు చేకూరు తుందన్నారు. నేలలో కరుగని మూలకాలను అనుకూలంగా మార్చుతుం దన్నారు. నీటి నిల్వ పెరుగుతుందన్నారు.మల్చర్ పరికరం కొయ్యకాళ్ల గడ్డిని చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి నేలపై సమాంతరంగా పరుస్తుంది. దీన్ని నీటి తడి పెట్టి అలాగే వారం, పది రోజుల పాటు మురగనివ్వాలి. తరువాత దున్నితే ముక్కలుగా మారిన గడ్డి నేలలో కలిసిపోతుంది. దీంతో నేలలో తేమ శాతం పెరుగుతుందన్నారు. నేల సారవంతం అవుతుందన్నారు. సాగు నీటి కొరతను సాగు తగ్గించుకోవచ్చునని రైతులకు సూచించారు.

బాలలంతా ఆన్‌లైన్‌లో అప్రమత్తంగా ఉండాలి

- ఎంఎల్ ప్రసాద్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



బాలలంతా ఆన్‌లైన్, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు ఉపయోగిస్తున్నపుడు అప్రమత్తంగా వ్యవహరించాలని స్కోప్ ఆర్డీ సంస్థ డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ సూచించారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో స్కోప్ ఆర్డీ ఆధ్వర్యంలో మండల పరిధిలో సాయిప్రభాత్ నగర్‌లోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పీర్ గ్రూప్ ఎడ్యుకేటర్స్‌కు ఒకరోజు శిక్షణ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ ప్రసాద్ మాట్లాడారు. ప్రస్తుతం డిజిటల్ ప్రపంచంలో ఇంటర్నెట్, వాట్సప్, ఫేస్బుక్ ఇతర సామాజిక మాధ్యమాలను విరివిగా ఉపయోగించడం వల్ల బాలలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, వాటిని సద్వినియోగం చేసుకొని చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి విష్ణు వందన, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ బాధ్యులు సుబ్రత్ కుమార్ పాండా, డాక్టర్ సమీర, కెవి కొండప్ప, సుజాత, ఐశ్వర్య, సంపూర్ణ, మౌనిక, నవ్య, షణ్ముఖి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

4న తల సేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం

- రైతు శ్రేయస్సు కోసమే నష్టాలు ఉన్న ఫ్యాక్టరీని నడుపుతున్నాం
- మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండీ నామ కృష్ణయ్య

నవతెలంగాణ-నేలకొండపల్లి



ఈ నెల నాలుగో తేదీన తన పుట్టినరోజు సందర్భంగా తలసేమియా బాధితుల సౌకర్యార్థం మధుకాన్ షుగర్స్ ఫ్యాక్టరీ ఆవరణమునందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండీ నామ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని రాజేశ్వరపురం వద్దగల మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవ కార్యక్రమాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు కుటుంబానికి చెందిన తాము రైతుల శ్రేయస్సు కోసమే నష్టాల్లో ఉన్న ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడుపుతున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తేనే షుగర్ ఇండస్ట్రీ ముందుకు సాగుతుందన్నారు. మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో రైతుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, కేన్ మేనేజర్ అప్పారావు, హెచ్‌ఆర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం



కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నగరంలోని రాపర్తినగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మైదానంలో వాకర్స్ కలిసి తనకు సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, కొప్పుల చంద్రశేఖర్, సోమిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కుసుపూడి శ్రీనివాస్‌రెడ్డి, కనిపెట్టి నర్సయ్య, నాంపల్లి శంకరయ్య బోడ రమేష్, బేబీ, బోడపట్ల సుదర్శన్, పాశం గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

'రఘురాంరెడ్డికే మాలల మద్దతు'

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని, రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దెదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పిండిప్రోలు లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్ బాబు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జీ.చెన్నయ్య పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశం లోమాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మెన్లు బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజు రమేష్ మన్నె శ్రీదర్‌రావులతో కలిసి చెన్నయ్య మాట్లాడారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు. దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ బాబు, మన్నె శ్రీదర్‌రావు, మాల మహానాడు నాయకులు పప్పుల ప్రసాద్, గోపోజు పిచ్చయ్య, కామల్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ విధులు ఆటంకపర్చిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-కారేపల్లి

ఎక్సైజ్ సిబ్బంది విధులకు ఆటంకపర్చిన వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై ఎస్.రాజారాం తెలిపారు. ఎస్సై తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం గేటురేలకాయలపల్లిలో సింగరేణి ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది ఎస్సై వసంతలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా బానోత్ బాలాజీ అనే వ్యక్తి వద్ద చీప్ లిక్కర్ కనిపించింది. దానిపై విచారిస్తూ కేసు నమోదు చేస్తున్న క్రమంలో ఎక్సైజ్ సిబ్బంది విధులకు ఆటంకపర్చటమే కాక దౌర్జన్యం చేస్తూ ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులకు దిగాడు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారుల పిర్యాదు మేరకు బాలాజీ మరి కొందరిపై ఎలక్షన్ కేసు, దౌర్జన్యం కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై రాజారాం తెలిపారు.

కిషన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కామేపల్లి

మండల పరిధిలోని బర్లగూడెం గ్రామపంచాయతీకి చెందిన పంప్ ఆపరేటర్ బానోత్ కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం కామేపల్లి మండల పంచాయతీ వర్కర్ల సంఘం తరఫున వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల పంచాయతీ వర్కర్ల సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, కార్యదర్శి శిలపాక శేషయ్య, ప్రధాన కార్యదర్శి పింగళి నాగభూషణం, నరాటి రామ్మూర్తి, నాగపురి వంశీ, బోడ వెంకటేష్, జరపల రామదాసు తదితరులు పాల్గొన్నారు.

బర్లగూడెం ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో..

భానోత్ కిషన్ కుటుంబానికి బర్లగూడెం ఉద్యోగస్తులు రూ.12,300 ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంభానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షులు బానోతు వీరు నాయక్, బానోత్ కిషన్, బానోత్ భావుసింగ్, బానోతు లాల్ సింగ్, ధరావత్ హనుమ, బానోత్ యుగంధర్, బానోత్ దూప్ సింగ్, మాలోత్ రాజ్ కుమార్ ,భూక్య సుమన్, ధరావత్ వీరు, ముడ్ రమేష్, బానోత్ శ్రీనివాస్, బానోత్ వంశీ, ధరావత్ రమేష్, మోతిలాల్, ఇస్లావత్ వీరన్న, ధరంసోత్ రామారావు, భూక్య సురేష్, మాలోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలు ఆయోమయానికి గురికావద్దు

- రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకే మద్దతు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలంలో టీడీపీ కార్యకర్తలను కొందరు ఆయోమయానికి గురి చేస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు పోలూరి రామారావు, బోడ మంగీలాల్ అన్నారు. మంగళవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మండెపూడి శ్రీనివాసరావు మండల కమిటీ రద్దు అయిందని తానే అధ్యకుడనని ప్రకటించుకోవటం విచారకరమన్నారు. మండల కమిటీ రద్దు కాలేదని ఆ కమీటీ పనిలోనే ఉందని, కార్యకర్తలు అయోమయానికి గురికావద్దని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్ర, జిల్లా కమిటీల నిర్ణయం మేరకే పని చేస్తామని వ్యక్తిగత నిర్ణయాలకు తావులేదన్నారు. కార్యకర్తలు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈసమావేశంలో టీడీపీ రైతు సంఘం అధ్యక్షులు దూదిపాళ్ల భాస్కర్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ.యాకూబ్ అలీ, బీసీ సెల్ అధ్యక్షులు వేమూరి కోటాచారి, ఎస్టీ సెల్ అధ్యక్షులు అలెం వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు భూక్యా రాంబాబు, నాయకులు గుగులోత్ హీరారాల్, ఉన్నం నాగేశ్వరరరావు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-ఖమ్మం

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎస్సైలు యండీ.అహమ్మద్, యండీ.సత్తర్, వీ.భద్రు, ఏఎస్సైలు ఆర్.శౌరీ, డీ.వేంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వీ.సీతరామారావు ఉన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. శాఖపరంగా రావలసిన బెన్ఫిట్స్ త్వరితగతిన అందిచేలా చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్‌లో 89.01 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఖమ్మంరూరల్ మండలంలో 89.01 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలతో కలిపి మొత్తం 743 మంది పరీక్ష రాయగా వారిలో 662 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జలగంనగర్‌లో నిర్వహిస్తున్న నేలకొండపల్లి మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదు అయింది. 9.8 జీపీఏతో షేక్ అంజుమౌల్, వి.సాయిరాం ప్రథమ స్థానం సాధించారు. ఏదులాపురం ఉన్నత పాఠశాలలో 32 మందికి గాను 30 మంది ఉత్తీర్ణులయ్యారు. 9.7 జీపీఏతో డి.సాహితి పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించింది. మంగళగూడెం ఉన్నత పాఠశాలలో 25 మందికి గాను 19 మంది ఉత్తీర్ణులయ్యారు. 9.7 జీపీఏతో ఎస్ గోపిచందన పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించింది. తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో 58 మందికి గాను 54 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.లలిత్‌భార్గవ్ 9.5 జీపీఏతో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించాడు. కేజీబీవీ పాఠశాలలో 38 మందికి గాను 37 మంది ఉత్తీర్ణులయ్యారు. కె.శ్రీవర్ష 9.5 జీపీఏతో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించింది. జలగంనగర్ ఉన్నత పాఠశాలలో 58 మందికి గాను 56 మంది, గోళ్లపాడు పోలేపల్లి ఉన్నత పాఠశాలలో 53 మందికి గాను 49 మంది,పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాలలో 30 మందికి గాను 29 మంది, గుదిమళ్ల ఉన్నత పాఠశాలలో 24 మందికి గాను 21 మంది, గొల్లగూడెంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 72 మందికి గాను 50 మంది ఉత్తీర్ణులయ్యారు. తల్లంపాడు ఉన్నత పాఠశాలలో 36 మందికి గాను 34 మంది, చింతపల్లి ఉన్నత పాఠశాలలో 11 మందికి గాను ఏడుగురు, ఆరెంపుల ఉన్నత పాఠశాలలో 14 మందికి గాను 12 మంది, ఎంవీపాలెం ఉన్నత పాఠశాలలో 37 మందికి గాను 27 మంది, ముత్తగూడెం ఉన్నత పాఠశాలలో 16 మందికి గాను 18 మంది, కొండాపురం ఉన్నత పాఠశాలలో 10 మందికి గాను ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మిగతా ఐదు ప్రైవేట్ పాఠశాలల్లో 175 మందికి కాను 164 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మండల పరిధిలోని మద్దులపల్లిలో నిర్వహిస్తున్న కూసుమంచి మండలానికి చెందిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత నమోదు అయింది. 79 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. బి.స్వాతి 10 జీపీఏతో ప్రథమ స్థానంలో నిలిచింది.

ప్రభుత్వ పాఠశాలలో 87 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-కల్లూరు

ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 87.81 శాతం ఉత్తీర్ణత సాధించగా, గురుకుల పాఠశాల, పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ దామోదర్ ప్రసాద్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మండలం మొత్తం 394 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 346 మంది ఉత్తీర్ణత సాధించారు. 48 మంది ఫెయిల యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 89 మంది పరీక్షలు రాయగా 67 మంది ఉత్తీర్ణత సాధించారు . బాలికల ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 37 మంది ఉత్తీర్ణత సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ పేరువంచ పాఠశాలలో 19 నుండి పరీక్ష రాయగా 19 మంది ఉత్తీర్ణత సాధించారు, జడ్.పి.హెచ్.ఎస్ బత్తులపల్లి పాఠశాలలో 11 మంది పరీక్ష రాయగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు, జడ్.పి.హెచ్.ఎస్ చంద్రు పట్ల పాఠశాలలో 33 మంది విద్యార్థులకు 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ ఎర్రబోయినపల్లి 17 మందికి 11 మంది ఉత్తీర్ణత సాధించారు. జడ్పీ హెచ్ఎస్ చెన్నూరు పాఠశాలలో 32 మందికి 26 మంది విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ వెన్నవల్లి పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణ సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ చిన్న కోరుకొండి పాఠశాలలో 49 మంది విద్యార్థులకు 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలలో 78 మందికి 78 మంది ఉత్తీర్ణత సాధించారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 18 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా 9.8 జిపిఏ పాయింట్లు సాధించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులని అభినందించారు.

పదిలో ప్రైవేటు పాఠశాల ప్రభంజనం

నవతెలంగాణ-ఎర్రుపాలెం

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం వెలువరించిన పదవ తరగతి ఫలితాల లో ప్రైవేటు పాఠశాలల ప్రతాపం ఈ సంవత్సరం కూడా కొనసాగింది.మండలంలో 12 ప్రభు త్వ ఉన్నత పాఠశాలల నుండి 315 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరు కాగా 254 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ఏడు ప్రైవేట్ పాఠశాల నుండి 143 మంది పరీక్షలకు హాజరు కాగా 142 మంది వి ద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఎర్రుపాలెం, జమలాపురం, వెం కటాపురం, బనిగండ్లపాడు, మామునూరు, భీమవరం, రామన్నపాలెం, మీనవోలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు మండల కేంద్రమైన ఎర్రుపాలెం గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షలకి 315 మంది విద్యార్థులు హాజరయ్యారు. భీమవరం పాఠశాల విద్యార్థి ఎస్.కె అరుబా 9.8 జీపిఏ, రామన్నపాలెం పాఠశాలకు చెందిన బి చిన్ని 9.7 జీప పి, మీనవోలు పాఠశాల విద్యార్థి గాయత్రి 9.5 జీపీఏ సాధించారు. ప్రైవేట్ పాఠశాలలో మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూలు మండలంలోనే అత్యధిక జీపీఏ సాధించిన పాఠశాలగా గుర్తింపు సాధించింది. గత సంవత్సరంలో భాస్కర పాఠశాల విద్యార్థులే పదిలో ఉన్నత ప్రతిభ కనపరిచారు. భాస్కర మెమోరియల్ పాఠశాలకు చెందిన వై జస్వంత్ రెడ్డి, నితిన్ సాత్విక్ పదికి పది జీపీఏ సాధించి పాఠశాలకు గుర్తింపు తెచ్చా రు. ఎర్రుపాలెం సెంట్ విన్సెంట్ పాఠశాల విద్యార్థి ఎ.సింధు పదికి పది జీపీఏ సాధించగా సిద్ధార్థ 9.8 జిపిఏ సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

టిఎస్ యుటిఎఫ్ రామకష్ణ కుమార్తె 'దరహాసిని' అత్యుత్తమ ప్రతిభ

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, శారద దంపతుల కుమార్తె దరహాసిని 9.8 జిపిఎస్ సాధించింది. దరహాసిని ఖమ్మంలో గల చైతన్య స్కూల్ నందు పదవ తరగతి విద్యను అభ్యసించింది. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో దరహాసిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. దరహాసినిని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోదా వెంకట నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు, మండల అధ్యక్షుడు భూపతి ప్రీతం, పలువురు ఉపాధ్యాయులు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతు, సిపిఎం శాఖ కార్యదర్శులు కొంగర గోపి, మంద వీరభద్రం, పలువురు రావినూతల గ్రామస్తులు అభినందించారు.

9.7 జిపిఏ సాధించిన దొండపాటి సత్యనారాయణ కుమార్తె 'హర్షిత సాయిశ్రీ'

నవ తెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు దొండపాటి సత్యనారాయణ, స్వరూపల కుమార్తె హర్షిత సాయి శ్రీ 9.7 జిపిఏ సాధించింది. హర్షిత సాయి శ్రీ ఖమ్మంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు విద్యను అభ్యసించింది. హర్షిత సాయి శ్రీ 9.7 జిపిఏ సాధించడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గుగులోతు పంతు, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, సిపిఎం శాఖ కార్యదర్శి కొంగర గోపి తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం ఫలితాలు

నవతెలంగాణ-తల్లాడ

పదో తరగతి ఫలితాల్లో బిల్లుపాడు విద్యార్థులు తమ సత్తా చాటారు. 26 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై నూరు శాతం ఫలితాలు సాధించారు. కొలిపాక కోటేశ్వరి 9.7 జీపిఎస్ సాధించింది. మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. వేముల నందిని 9.5 జిపిఏతో ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలలో మరోసారి జయకేతనం

నవతెలంగాణ - కూసుమంచి

2023 - 24 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో కూసుమంచి జిల్లా పరిషత్ పాఠశాల అత్యున్నత ఫలితాలను సాధించింది. పాఠశాల విద్యార్థులు పాశిని.శ్రీజ(9.8), తంగెళ్ళ.మహాలక్ష్మి(9.7), తాటికొండ దీక్షిత(9.5), అల్లం రుమలేష్(9.5) మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో అత్యధిక గ్రేడ్ సాధించారు. మరో 11 మంది 9 పాయింట్స్ సాధించారు. మొత్తంగా 183 మంది పరీక్షకు హాజరు కాగా 163 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 89. వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ప్రణాళికతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు కషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి తెలిపారు.

కెజిబివిలో నూరు శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 40 మంది విద్యార్థినులకు గాను 40 మంది పాస్ అయ్యి నూరు శాతం ఫలితాలను సాధించినట్లు ఎస్ఓ బండారు ఇందిరా తెలిపారు. కస్తూర్బాగాంధీ విద్యార్థినిలు సాధించిన ఫలితాల్లో ప్రథమ స్థానంలో ఇద్దరు బి.హారిక 8.8, జి.ప్రణవి 8.8, ద్వితీయ స్థానంలో ఇద్దరు బి.నాగేశ్వరి 8.7, వి.రేమశ్రీ 8.7,తతీయ స్థానంలో జే అనుష్క 8.3, బి.యూన్సి 8.3, కె.వల్లవి 8.3, కె శ్రావణి 8.3 జిపిఏతో కస్తూర్బాపాఠశాల టాపర్స్ గా నిలిచారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మాట్లాడుతూ వందకి వంద శాతం ఉత్తీర్ణతతో అంచలంచలుగా బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఫలితాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ఎస్ఓ బి.ఇందిరా ఉపాధ్యాయునిలు, తల్లిదండ్రులు అభినందించారు.

పదిలో ప్రతిభ చూపిన కవలలు

నవతెలంగాణ-కారేపల్లి

పది ఫలితాల్లో కారేపల్లి మండలానికి చెందిన కవలలు ప్రతిభ చూపారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో కారేపల్లికి చెందిన కవలలు జూపల్లి సుప్రజ 10/10, జూపల్లి సృజన 9.8/10, గుగులోత్ ప్రదీప్ 9.8/10, గుగులోత్ విఘ్నేష్ 9.7/10 లు జీపీఏ సాధించి అందరి ప్రసంశలు పొందుతున్నారు. ఈ కవలలు కారేపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు కావటం గమనార్హం వీరిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ అభినందించారు.

పది ఫలితాల్లో మెరిసిన మేడేపల్లి హైస్కూల్

నవతెలంగాణ-ముదిగొండ

పదిలో నూరు శాతం ఉత్తమ ఫలితాలతో మేడేపల్లి హైస్కూల్ మెరిసింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడేపల్లి 2024 ఎస్ఎస్సి ఫలితాల్లో 100% రిజల్ట్‌తో మరొకసారి విజయభేరి మోగించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు.ఈవిద్యాసంవత్సరంలో 10/10 గ్రేడ్ గణితంలో ఆరుగురు సైన్సులో నలుగురు, ఇంగ్లీషులో ఇద్దరు, సోషల్‌లో ఒకరుగా నిలిచారని పాఠశాలలో మొత్తం విద్యార్థులు 35 మందికి,35 మంది ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారన్నారు.పాఠశాల ప్రథమ స్థానంలో ఎం రమ్యశ్రీ 9.3,వి నరేష్ 8.8,పి జ్యోతిక జిపిఏతో ద్వితీయ స్థానంలో నిలిచారని ఆయన పేర్కొన్నారు.హైస్కూల్లో నూరు శాతం పది ఫలితాలు సాధించడం పట్ల పాఠశాల హెచ్ఎం బండి నాగేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్, గ్రామ పెద్దలు భాస్కరరావు, ఉపేందర్, పాఠశాల పీఈటి బి కృష్ణయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో ముదిగొండ గురుకుల ప్రతిభ

నవతెలంగాణ-ముదిగొండ

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ముదిగొండ ఎస్సీ గురుకులంలో 80 మంది విద్యార్థులకుగాను, 80 మంది పాస్ అయ్యి నూరు శాతం రిజల్ట్స్ సాధించినారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులలో మహేష్ 9.8 జిపిఏ పొంది పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఈ గురుకులం నుండి 12 మంది విద్యార్థులు 9 జిపిఏకు పైగా సాధించి ముదిగొండ, మధిర మండలంలోనే టాపర్‌గా నిలిచినందుకు ఖమ్మం జిల్లా ఆర్సిఓ ప్రత్యూష విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు, కాగా తమగురుకులం నుండి అంచెలంచలుగా ఉత్తీర్ణశాతం పెరుగుతున్నందుకు గురుకుల ప్రిన్సిపాల్ ఎల్. ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ షాహీన్ సుల్తాలు సంతోషాన్ని వ్యక్త పరిచినారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-వైరాటౌన్

తెలంగాణా గురుకుల విద్యాలయం (బాలికలు), వైరా విద్యార్థినిలు మంగళవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. జె.నాగశ్రీ, ఎం.ఆశ్రిత, వి.శాంతి 10 జిపిఎ పాయింట్లు, ఆర్.నవ్య, పి.సాహితీ 9.8 గ్రేడ్ పాయింట్లు, ఎ.ప్రియ, పి.శ్రీలత 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించారు. 9 కంటే ఎక్కువ పాయింట్స్ సాధించిన 24 మంది విద్యార్థినీలను, పాస్ అయిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ బి.రమ, పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన కేజీబీవీ

నవ తెలంగాణ - బోనకల్

మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు ప్రత్యేక అధికారిని బుడిపాటి కమలవాహిని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని పి కావేరి 8.3 జీపీఏ సాధించి విద్యాలయం స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. జీ.దేవి 8.0 జిపిఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఆరుగురు ఫెయిల్ అయ్యారు. 84 శాతం ఉత్తీర్ణత నమోదయింది. విద్యాలయం స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థినిని ప్రత్యేక అధికారిని కమల వాహిని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ప్రయివేటుకు ధీటుగా గురుకుల పాఠశాల

నవతెలంగాణ- కల్లూరు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. పాఠశాలలో చదివిన విద్యార్థులు కంచపోగు నవ్య శ్రీ, జీపీఏ పాయింట్ సాధించి పాఠశాలతో పాటు రాష్ట్రస్థాయిలో నిలిచింది . అదే విధంగా నలుగురు విద్యార్థులు 9.8, 9.7 నలుగురు, 9.5 నలుగురు, 9.3 నలుగురు, 9.0 ఏడుగురు జీపిఎ పాయింట్స్ సాధించారని తెలిపారు. పాఠశాలలో 78 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 78 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ కే శ్రీలత తెలిపారు.

పది ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-వేంసూరు

మండలంలోని 8 పాఠశాలలో 259 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 247 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులను, విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి చల్లంచర్ల వెంకటేశ్వరరావు అభినందించారు

చిరునోముల విద్యార్థికి మండల ప్రథమ స్థానం

బ్రాహ్మణపల్లి పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత

జానకిపురం ఉన్నత పాఠశాల అత్యల్పం







నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిరునోముల ఉన్నత పాఠశాల విద్యార్థి వేమ అరవింద కుమార్ మండల స్థాయిలో 9.5 జిపిఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని చిరునోముల నివాసిని మోదుగుల ఆశ్రిత 9.3 జిపిఏ సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని గుడిద అఖిల మండల స్థాయిలో 9.2 జిపిఏ సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. బ్రాహ్మణపల్లి 100 శాతం ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా జానకిపురం ఉన్నత పాఠశాల 67 శాతం ఫలితాలు సాధించి చివరి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఈ ఏడాది మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు చిరునోముల గ్రామానికి చెందిన విద్యార్థులు కావటం విశేషం.

బోనకల్ ఉన్నత పాఠశాల నుంచి 29 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణులయ్యారు. జె. శ్రీబాల ఈ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది.79 శాతం ఉత్తీర్ణత నమోదయింది. చిరునోముల పాఠశాల నుంచి 15 మంది పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణులయ్యారు. వేమ అరవింద్ కుమార్ 9.5 జిపిఏతో ప్రథమ స్థానంలో నిలిచాడు. 86.6 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ముష్టికుంట్ల పాఠశాల నుంచి 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల నుంచి మోదుగుల ఆశ్రిత 9.3 జిపిఎస్ సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. 70 శాతం నమోదు ఉత్తీర్ణత అయింది. రావినూతల పాఠశాల నుంచి 21 మంది పరీక్షరాయగా 17 మంది ఉత్తీర్ణులయ్యారు ఈ పాఠశాల నుంచి బుక్య ప్రీతి 9.0 జిపిఎస్ సాధించి ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. 81 శాతం ఉత్తీర్ణత నమోదయింది. గోవిందాపురం ఎల్ పాఠశాల నుంచి 23 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలో సారిక జస్వంత్ 8.5 జిపిఎస్ సాధించి ఆ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. 69 శాతం ఉత్తీర్ణత నమోదయింది. జానకిపురం పాఠశాల నుంచి 31 మంది పరీక్షలు రాయగా 21 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల నుంచి ఎన్ ప్రణవి 8.8 జిపిఏ సాధించి ఆ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల నుంచి ఆరుగురు పరీక్షల రాయగా ఆరుగురు ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల నుంచి గుడిద అఖిల 9.2 జిపిఏ సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత నమోదయింది. కలకోట పాఠశాల నుంచి 19 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు ఎం పూజిత 9.0 జిపిఎస్ సాధించి ఆ పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది 84 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మోటమర్రి పాఠశాల నుంచి 18 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇరుకు నందిని 9.0 జిపిఎస్ సాధించి ఆ పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. 94 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఆళ్ళపాడు ఉన్నత పాఠశాల నుంచి 23 మంది పరీక్షలరాయిగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల నుంచి బి.రాములు సాయి 8.8 జిపిఎస్ సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. 70 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

మండల వ్యాప్తంగా 10 ఉన్నత పాఠశాలల నుంచి 218 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 168 మంది ఉత్తీర్ణులయ్యారు. 50 మంది ఫెయిల్ అయ్యారు. పరీక్షలు వారిలో బాలురు 133 మంది, బాలికలు 85 మంది ఉన్నారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో బాలురు 98 మంది, బాలికలు 70 మంది ఉన్నారు. మొత్తం మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి ఈ ఏడాది మొత్తం 488 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 423 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలులు 205, బాలికలు 218 మంది ఉన్నారు.

నూరు శాతం ఫలితాలు సాధించిన సర్కార్ బడులు

నవతెలంగాణ-కారేపల్లి

పదో తరగతి ఫలితాల్లో కారేపల్లి మండలానికి చెందిన 6 ప్రభుత్వ పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించి సత్తా చాటాయి. మండలంలో 15 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ కోమట్లగూడెం, బాజుమల్లాయగూడెం, విశ్వనాధపల్లి, ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల, గాంధీనగర్ గిరిజన గురుకుల పాఠశాల, మైనారిటీ గురుకుల పాఠశాల ల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థి జూపల్లి సుప్రజ 10/10 జీపీఏ, జూపల్లి సృజన 9.8, ఆదెర్ల స్టెల్ల 9.8, పీ.సాద్విక్ 9.8, జీ.ప్రదీఫ్ 9.8, జీ.విగ్నేష్ 9.7, జీ.నీరజ్‌కుమార్ 9.7, జే.నందకిషోర్ 9.7, పాలిక శ్రీవల్లి 9.7, ఏ.రక్షిత 9.7, బీ.పూజత 9.7, బీ.హర్షిణి 9.7, కోమట్లగూడెంకు చెందిన జే.వినయ్‌కుమార్ 9.8, మేకలతండా అశ్రమపాఠశాలకు చెందిన తేజావత్ దనలక్ష్మి 9.7 జీపీఏ సాధించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలలు 86.60 శాతం ఫలితాలు వచ్చాయి



ప్రయివేటు పాఠశాలల ఉత్తీర్ణత 94.91శాతం

కారేపల్లి మండలంలో ప్రయివేటు పాఠశాలల పదోతరగతి ఫలితాలలో 94.91 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మాధారం జేడీఏవీ స్కూల్ విద్యార్థులు 96.42 శాతం ఉత్తీర్ణత సాధించగా దారావత్ వేణుగోపాల్ 9.7 జీపీఏ సాధించాడు. కారేపల్లి నిర్మలహైస్కూల్ లో 95.45 శాతం ఫలితాలు రాగా యూ.ప్రసన్న 9.7 జీపీఏ సాధించారు. సరస్వతి విద్యాలయంలో 92.85 శాతం ఉత్తీర్ణత పొందగా ఏ.పూజిత 9.2 జీపీఏ సాదించి నట్లు ఎంఈవో జయరాజ్ తెలిపారు.

పది పరీక్ష ఫలితాల్లో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చింతకాని



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాగులవంచ శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచారు. పాఠశాల విద్యార్థుల్లో బుడిగం అభిషేక్ 9.7 జీపీఏ సాధించారు. తోటకూరి స్వాతి 9.5, జీపీఏ, షేక్ శైను 9.5, ఆర్కాట్ వినీషా 9.5, గోంగూర పూజిత 9.5, జిపిఏ సాధించారు. గుర్రం విష్ణువర్ధన్ 9.3, భీమ పంగి ఇమ్మానియేల్ 9.3, మహమ్మద్ లూబ్‌న్న,9.3, టేకుమట్ల సాయి ప్రసన్న 9.2, గువ్వలగుంటి ఉషశ్రీ 9.2, మునుగోటి మధుకర్ 9.0, మద్దినేని ఉష శ్రీ 9.0 జిపిఏ సాధించారు. పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో 12 గురు 9.౦ గ్రేడ్ పాయింట్లు సాధించగా... 10 మంది విద్యార్థులు 8 జీపీఏ సాధించారు. తెలుగు సబ్జెక్టులో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు విద్యార్థులు హిందీ సబ్జెక్టులో 10 మంది విద్యార్థులు ఇంగ్లీష్,, మాథ్స్ సబ్జెక్టులో ఐదుగురు సోషల్ సబ్జెక్టులో 13 విద్యార్థులు 10 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ తన్నీరు రామారావు అభినందించారు.

ఎంజెపి గురుకుల విద్యాలయం విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - బోనకల్

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థుల ప్రభంజనం సష్టించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల స్థాయిలో ఈ విద్యాలయం విద్యార్థి పి.హరి గణేష్ 9.7 జిపిఎస్ సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. అదే విధంగా బీ.కార్తిక్ 9.3 జిపిఎస్ సాధించి ఆ విద్యాలయం స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. ఈ విద్యాలయం నుంచి 50 మంది విద్యార్థులు పరీక్షల రాయగా 58 మంది ఉత్తీర్ణులయ్యారు. గురుకుల బాలికల పాఠశాల నుంచి 78 మంది పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు 8.3 జిపిఎ సాధించారు. తాళ్లూరి లిస్మ 8.3, నల్లపు కస్తూరి 8.3, కోడి భవ్య శ్రీ 8.3, తోటపల్లి శైలజ 8.3 జిపిఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బుక్య పార్వతి, ఉపాధ్యాయులు అభినందించారు. చిరునోములలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ పాఠశాలలో 29 మంది పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాలికలదే పైచేయి

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల రీజినల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ తరపున మొత్తం విద్యార్థిని విద్యార్థులు 932 మంది పరీక్షకు హాజరయ్యారని జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ప్రత్యూష తెలిపారు. వారిలో 908 మంది ఉత్తీర్ణత సాధించారని, వారిలో 24 మంది విద్యార్థిని విద్యార్థులు ఫెయిల్ అవ్వగా, మొత్తంగా 97.34 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాల విద్యార్థిని కల్లూరు కె.నవ్య శ్రీ 10/10, కూసుమంచి బి. స్వాతి 10/10, సత్తుపల్లి జె.సిద్ధార్థ 10/10 పాయింట్స్‌తో అద్భుతమైన ఫలితాలు సాధించారని తెలిపారు .వరుసగా ఖమ్మం జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల వైరా, కల్లూరు, నేలకొండపల్లి, కూసుమంచి, ముదిగొండ పాఠశాలలు100 శాతం ఉత్తీర్ణతో ముందు వరుసలో ఉన్నాయన్నారు. సత్తుపల్లి 98.6 శాతం, టేకులపల్లి 98 శాతం, అడవి మల్లెల 97.8 శాతం, దానవాయిగూడెం 96 శాతం, ఎర్రుపాలెం 93.40 శాతం, మధిర 92.31 శాతం, తిరుమలాయపాలెం 92 శాతం ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ప్రత్యూష, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్‌కి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో పది ఫలితాల్లో ప్రభంజనం

నవతెలంగాణ-ముదిగొండ




రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పది ఫలితాలలో మండలంలో 15 ప్రభుత్వ హైస్కూల్స్ తోపాటు, బిసి,ఎస్సీ గురుకుల పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, నాలుగు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచినారు. 642 మంది పది పరీక్షలు రాయగా 604 మంది పాసయ్యారని ఎంఈఓ బివి రామాచారి తెలిపారు. వీరిలో ముదిగొండ, బాణాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జి మనశ్రీ, టీ తరుణ్ 9.8 జిపిఎస్ సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. కమలాపురం, సాయి మెరిట్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన పి.నవీన్ కుమార్, బి వంశీ పదికి పది జీపీఏ సాధించి మండలంలో టాపర్స్‌గా నిలిచారు. గోకినేపల్లి గీతాంజలి ప్రైవేట్ పాఠశాలకు చెందిన పి.చంద్రసిద్ధార్థ 9.7, ఎం రవి 9.3, ఎస్కే నజీర్ బాబా 9.0 ఉత్తమ గ్రేడ్లు పొంది నూరు శాతం ఫలితాలను సాధించి మరోసారి విజయం పరంపరం కొనసాగించారు. పది ఫలితాల్లో విజయకేతనం ఎగరేసిన విద్యార్థిని, విద్యార్థులను సాయి మెరిట్, గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్లు కందుల శంకరయ్య, వై నాసరయ్య అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌లోకి 'చింతనిప్పు'

రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా మొన్నటి వరకు కొనసాగిన చింతనిప్పు కృష్ణచైతన్య ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన విషయం విదితమే. పార్టీ వీడుతున్నట్లు కేసీఆర్‌కు రాజీనామా లేఖ రాసిన ఆయన కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసిన కృష్ణచైతన్యకు సీఎం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం బుధవారం నుంచి ప్రచారంలో పాల్గొంటానని కృష్ణచైతన్య 'నవతెలంగాణ'కు తెలిపారు.

c m y k